



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 52, పేజీలు - 08

గురువారం, జూన్ 20, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## మౌన దీక్షలో గులాబీ బాస్

– ఇంకెంత కాలం.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నెల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పరాభవం తర్వాత పదేళ్లు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సైలెంట్ అయ్యారు. అధికారంలో ఉండి అహంకార ప్రదర్శించిన గులాబీ పార్టీని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బండకేసి బాదారు. లోక్‌సభ ఎన్నికల్లో సున్నా చుట్టేశారు. ఇక లోక్‌సభ ఎన్నికలకు ముందు కేసీఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేసిన కేసీఆర్.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మాత్రం పూర్తిగా సైలెంట్ అయ్యారు. మూడు నెలలుగా జైల్లో ఉన్న కవితను కూడా పరామర్శించేందుకు వెళ్లడం లేదు.

### కూతురుకు బెయిల్ తెచ్చుకోలేక..

అధికారంలో ఉన్నప్పుడు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేస్తా, పొరుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలను మార్చేస్తా, తెలంగాణలో బీఆర్ఎస్ తప్ప మరే పార్టీనైనా తొక్కేస్తా అంటూ బీరాలు పలికిన కేసీఆర్.. అధికారం కోల్పోయాక తన కూతురు కవితను జైలు నుంచి విడిపించుకోలేకపోతున్నారు. గత ఎన్నికల సమయంలో తన గెలుపుతోపాటుగా ఏపీలో తన మిత్రుడు జగన్ గెలుపు కోసం కూడా సాయమందించిన కేసీఆర్ ఇప్పుడు సొంత పార్టీని కాపాడుకోవడానికి మరొకరిసాయం సాయం కోరాల్సిన పరిస్థితి నెలకొంది.

### మార్పు మంచిదే..

దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని పార్టీ పేరు మార్చిన కేసీఆర్ పార్టీ నేతల స్థానాలు మార్చి ఆయన స్నేహితుడు జగన్ అధికారం కోల్పోయారు. వారి గెలుపు కలలను ప్రజలు కల్లలు చేశారు. ఓటమి రుచి చూపించారు. మరోవైపు తెలంగాణలో బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. దీంతో గులాబీ పార్టీలో ఉన్నవారు ఆ పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు షెడ్డుకు పోయిందని, రెట్టింపు స్పీడ్‌తో మళ్లీ వస్తుందని చెప్పి పార్టీ క్యాడర్‌లో ధైర్యం నింపే పనిచేశారు. కానీ, రెంట్టింపు స్పీడ్ కాదు స్టార్టింగ్ ట్రబుల్‌లో

6లో

పుస్తకాలు కాలిపోవచ్చు కానీ

## జ్ఞానం కాదు

– నలంద వర్శిటీ కొత్త క్యాంపస్ ప్రారంభంలో ప్రధాని మోదీ




**పాట్నా (ప్రశ్న న్యూస్)** అగ్నిజ్వాలల్లో పుస్తకాలు కాలిపోవచ్చని కానీ జ్ఞానం కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్‌ను ఆయన ప్రారంభించారు. నలంద వర్శిటీ భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నమని ఈ కొత్త క్యాంపస్ దేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందని అన్నారు. వర్శిటీ పునఃనిర్మాణంలో మన భాగస్వామ్య దేశాలు సైతం పాలు పంచుకున్నాయని ఆయా స్నేహపూర్వక దేశాలను అభినందిస్తున్నామని పేర్కొన్నారు.

6లో

అమరావతి పై

## చంద్రబాబు ఫోకస్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబు గురువారం రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉండవల్లిలోని ప్రజా వేదిక నుంచి పర్యటన ప్రారంభం కానుంది. రాజధాని నిర్మాణాలు, శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా సీఎం సందర్శించనున్నారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, జడ్జిల గృహ సముదాయాలకు సంబంధించిన సైట్లు సీఎం పరిశీలించనున్నారు. రాజధాని ప్రాంతంలోని వివిధ నిర్మాణాల స్థితిగతులను తెలుసుకోనున్నారు. ఐకానిక్ భవనాల నిర్మాణాల కోసం నాడు పనులు మొదలు పెట్టిన సైట్ లను కూడా సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు.

### రెండున్నరేళ్లలో మొదటి దశ పూర్తి చేస్తామన్న మంత్రి నారాయణ

ఇప్పటికే అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. మున్సిపల్ మంత్రి నారాయణ అమరావతి తొలి దశను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా ప్రకటించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం గతంలో రూపొందించిన

6లో



21న తెలంగాణ

## కేబినెట్ భేటీ

– రుణమాఫీ సహా కీలక అంశాలపై చర్చకు ఛాన్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జూన్ 21న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరగనుంది. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ప్రధానంగా ఇదే అంశంపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ. 30 వేల కోట్లు, రైతు భరోసాకు మరో రూ. 7 వేల కోట్లు అవసరమవడంతో.. నిధుల సేకరణ ఎలా అనే అంశంపైనా మంత్రివర్గంలో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాపైనా కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ

6లో

ఎంపీ పదవి కరీంనగర్

## ప్రజలు పెట్టిన భిక్ష

- కేంద్ర మంత్రిగా తొలిసారి కరీంనగర్‌కు బండి సంజయ్
- కరీంనగర్ నేలను తాకి, సాష్టాంగ నమస్కారం
- 'ఇది మీరు పెట్టిన భిక్షే' అంటూ భావోద్వేగం



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** తన పదవిని, హోదాను కార్యకర్తలకే అంకితం చేస్తున్నానని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ ప్రకటించారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే కార్యకర్తలు ఉన్నారు కాబట్టే కేంద్రం తనను గుర్తించిందని ఆయన అన్నారు. కార్యకర్తలు 152 రోజులు తమ కుటుంబానికి దూరమై ప్రజా సంగ్రామ యాత్రతో తన వెంట నడిచారని ఆయన గుర్తుచేశారు. కేంద్రంలో హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి బుధవారం (జూన్ 19) తొలిసారిగా కరీంనగర్‌కు వచ్చిన బండి సంజయ్‌కు

6లో

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయి,

## వరుసగా ఘోరాలు

– సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్ లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నదని గుర్తు చేశారు. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్ ను భక్షిచే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య అని హరీష్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి

6లో

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## 'ఆన్ డ్యూటీ'

- ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ
- విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో చేపట్టారు
- పవన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు, అధికారులు



విజయవాడ (ప్రశ్న న్యూస్) డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యానవన సంబంధిత పనులకు అనుసంధానించి నిధుల మంజూరుపై తొలి సంతకం చేశారు. అలాగే, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి సంబంధించి రెండో సంతకం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనకు జనసేన నేతలు, టీడీపీ నేతలు అభినందనలు తెలియజేశారు. అధికారులు సిబ్బంది శాలువాతో

6లో

## ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

– శ్రీలక్ష్మి జీఏడీకి అటాచ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఐఏఎస్‌లను బదిలీ చేశారు. పలువురు అధికారులను జీఏడీకి అటాచ్ చేశారు. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌లను జీఏడీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మురళీధర్ రెడ్డిని కూడా జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీలక్ష్మి స్థానంలో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శిగా శశిభూషణ్ కుమార్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేదిని నియమించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సిద్ధార్థ జైన్, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా సౌరబ్ గౌర్, నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా సౌరబ్ గౌర్ (అదనపు బాధ్యతలు), పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్, ఐటీ–ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోన శశిధర్ (పూర్తి అదనపు బాధ్యతలు), ఉద్యాన, మత్స్య శాఖ సహకార విభాగాల కార్యదర్శిగా బాబు, ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌గా కాటమనేని

6లో

## ఎండకు పిట్టల్లా రాలిపోతున్న జనం

– ఒకేరోజులో 50 కిపైగా మృతులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా వర్షాలు ఇంకా కురవడం లేదు. దక్షిణ భారత దేశంలో భానుడు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ గత కొన్ని రోజులుగా ఉత్తర భారతాన్ని మాత్రం ఎండలు వణికిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో సుమారు 50 డిగ్రీల ఎండలు నమోదు అవుతున్నాయి. ఇక ప్రధానంగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో హీట్ వేవ్ దారుణంగా ఉంది. ఈ క్రమంలోనే గత 24 గంటల్లోనే ఢిల్లీలో ఏకంగా 50 కి పైగా మరణాలు సంభవించడం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. ఇక ఎండదెబ్బ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చేరిన వారి సంఖ్య పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీలోని 10 జిల్లాలు ఉండగా కేవలం 3 జిల్లాల్లోనే ఈ 40 కి పైగా మరణాలు చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గడిచిన 24 గంటల్లో 50కి పైగా మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వాసుపత్రులకు తరలించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ 50 మృతదేహాల్లో 40 మృతదేహాలను డీడీయూ ఆస్పత్రిలోనే చేర్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణాలకు సరైన కారణం.. శవపరీక్ష రిపోర్ట్ ఆధారంగా తెలుస్తుందని అధికారులు పేర్కొన్నా.. అవి ఎండవేడిమికే అని ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మృతుల సంఖ్య అసాధారణంగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని డాక్టర్లు చెబుతున్నారు.

ఢిల్లీలోని లజ్‌పత్‌నగర్‌లో 7 మృతులు, నైరుతి ఢిల్లీలో 2 ఇద్దరు మరణాలు నమోదయ్యాయి. ఇక గత 24 గంటల్లో ఢిల్లీలోని 10 జిల్లాల్లో 50 మందికి పైగా మరణాలు నమోదయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఆ మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవని డాక్టర్లు తెలిపారు. సగటున 100 మంది వ్యక్తులు వేడి, అలసట, అతిసారంతో బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలతోనే ఆస్పత్రుల్లో చేరుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇక ఢిల్లీలోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో మొత్తం 36 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు ఆ ఆస్పత్రి డాక్టర్లు తెలిపారు. ఆ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో ఎండ వేడిమికి ఓ రోగి మృతి చెందినట్లు చెప్పారు. ఇక ఆస్పత్రిలోని హీట్ స్ట్రోక్ యూనిట్‌లో

6లో

## బస్టాండ్ లో జన్మించిన పాపకు జీవిత కాలం ఉచిత బస్ పాస్: ఆర్టీసీ ఎండి సజ్జనార్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు వివరించింది. గత ఆదివారం కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పు లతో బాధపడుతున్న గర్భిణికి ఆర్టీసీ సిబ్బంది పురుడు పోసి మానవ త్వాన్ని చాటుకున్నారు. దీంతో కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళకు పురుడు పోసిన సిబ్బందిని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అభినందించారు. బుధవారం హైదరాబాద్ లోని బస్ భవన్ లో సంస్థ ఉన్నతాధి కారులతో కలిసి వారిని ఘనంగా సత్కరించారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ( ప్రశ్న న్యూస్)** అమెరికా పర్యటన ముగించుకొని మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చిన ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో సత్కరించారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని లోని అడవిసోమన్ పల్లి లో నెలకొల్పే కోకో కోలా కంపెనీతో ఈ ప్రాంతం లోని వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడం లో మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మంథనిలో బడిబాట ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు దిశా దశ నిర్దేశించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా లోని బాలుర హైస్కూల్లో బడిబాట ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ప్రభుత్వము తీసుకునే పథకాలను విద్యార్థులకు విద్యార్థులకు అందుబాటులోకి



తీసుకురావాలని అహర్నిశలు కష్టపడి పనిచేయాలని ఉపాధ్యాయులకు జిల్లా అధికారులకు సూచించడం జరిగింది ఈ బడిబాట కార్యక్రమంలో కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యను బలోపేతం చేయడానికి అమ్మ ఆదర్శ కమిటీలను వేసి పాఠశాలలో మౌలికమైన సౌకర్యాలను నెలకొల్పి రాష్ట్రములోనే పెద్దపెల్లి జిల్లా ను ప్రథమ స్థాయిలో నిలవాలని జిల్లా విద్యాధికారికి తగు సూచనలు చేశారు 2024 - 25 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థులను మౌలిక వనరులను ఉపయోగించుకొని శక్తిసామర్థ్యాలతో నైపుణ్యమైన విద్యను నేర్చుకొని సమాజ పురోగతికి పూర్వ అభివృద్ధికి సమాజ పురోభివృద్ధికి విద్యార్థులు తగిన లక్ష్యాలను వైపు వెళ్లాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు జవహర్లాల్ నెహ్రూ నానుడిని విద్యార్థులకు పూనమ్ పరిశీలన చేశారు దేశం సర్వతోముఖాభివృద్ధికి పథములో నడవాలంటే విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు చేరవేసి ప్రతి ఒక్కరూ జిజ్ఞాసతో విద్యా విషయాల పైన అవగాహన కలిగి ఉండి ప్రభుత్వ పరిపాలన చేస్తున్న అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ప్రజా పాలన ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇచ్చి పరిపాలన కొనసాగిస్తున్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్నటువంటి అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక కలెక్టరు, డాక్టరు, ఇంజనీరు ,ఉపాధ్యాయుడు, శాస్త్రవేత్త, ప్రొఫెసర్ , పరిశోధకుడుగానో నైతిక విలువలు కలిగిన ఒక రాజకీయ నాయకుడుగాను సత్య అన్వేషణ పద్ధతులను ఉపయోగించుకొని దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి మేల్కొల్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి కోయ శ్రీహర్ష అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ జిల్లా విద్యాధికారి మాధవి , డి ఆర్ డి ఓ, సీఈవో ,ఆర్డిఓ ,ఎమ్మార్వో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ బాలిక హత్యకేసులో

# తండ్రే నిందితుడు





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మియాపూర్ లో కలకలం రేపిన బాలిక అనుమానాస్పద మృతి కేసును మియాపూర్ పోలీసులు చేధించారు. నాలుగు పోలీసు బృందాలతో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బాలిక వసంత(12) మర్డర్ కేసులో ఆమె తండ్రి నరేష్ నిందితుడని తేల్చారు పోలీసులు. మియాపూర్ ఏసీపీ నరసింహ్మా రావు బాలిక హత్యకేసు వివరాలు వెల్లడించారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు చేశారు. ముమ్మర దర్యాప్తు అనంతరం వారం రోజుల తర్వాత బాలిక మిస్సింగ్ మిస్టరీ వీడింది. తండ్రిపై అనుమానంతో తమదైన తీరులో పోలీసుల దర్యాప్తు చేశారు. పోర్న్ వీడియోలు చూడడం, మద్యపానానికి బానిసైన బాలిక తండ్రి బానోతు నరేష్ తన కోరిక తీర్చాలంటూ బాలికపై తండ్రి నరేష్ ఒత్తిడి తెచ్చాడు. అమ్మకు చెప్తానని బాలిక గట్టిగా అరవడంతో కోపంతో కన్న కూతురిని హత మార్చాడు తండ్రి నరేష్. నడిగడ్డ తండా సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టి అనంతరం బాండ రాయితో కొట్టి హత్య చేశాడు. బాలికను హతమార్చి నిర్మానుష్య ప్రాంతం నుండి బయటకు వచ్చాడు బాలిక తండ్రి నరేష్.11 నిమిషాల వ్యవధిలోనే బాలికను హత్య చేశాడు తండ్రి నరేష్.అనంతరం అక్కడి నుండి బయటకు వచ్చాడు. బాలిక చనిపోయిందా లేదా అని చూసేందుకు మరోసారి హత్య జరిగిన ప్రదేశానికి వెళ్లి నిర్ధారించుకున్నాడు. వరుసగా మూడు రోజుల పాటు బాలిక మృతదేహాన్ని చూడడానికి హత్య చేసిన ప్రదేశం వెళ్లి వచ్చాడు. హత్య చేసిన రోజే తన కూతురు మిస్ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు నరేష్ దంపతులు. వారం రోజుల పాటు అస్సలు విషయం చెప్పకుండా నటించాడు బాలిక తండ్రి నరేష్. బాలిక తండ్రి నరేష్ హత్య చేసినట్లుగా పోలీసుల నిర్ధారణకు వచ్చారు. బాలిక తల్లిదండ్రులది స్వగ్రామం మహబూబబాద్ జిల్లా మర్రిపెడ మండల్ ఎల్లంపేట్ గ్రామం లక్ష్మన్ తండా. బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్ మియాపూర్ లోని నడిగడ్డ తండాకు వలస వచ్చారు నరేష్ దంపతులు. వచ్చిన 15 రోజులకే జూన్ 7న కన్న కూతురును హత్య చేశాడు తండ్రి నరేష్. నాలుగు బృందాలతో సీసీ టీవీ ఫుటేజ్ ను పరిశీలించిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## వర్షాకాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### - శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విధులను నిర్వర్తించాలని శేరిలింగంపల్లి జడ్సీ స్నేహ శభరీష్ ఆదేశించారు. అనునిత్యం అప్రమత్తంగా ఉండి అవసరమైన ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మాన్ సూన్ బృందాలతో జడ్సీ స్నేహ బుధవారం తన ఛాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సీ స్నేహ శభరీష్ మాట్లాడుతూ.. ప్రధానంగా వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినందున నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నాలాల ఆక్రమణలను తొలగించాలని,వర్షపు నీరు ఆటంకం లేకుండా ముందుకు సాగేలా చూడాలన్నారు. నాలాల్లో చెత్త ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయించాలని జడ్సీ ఆదేశించారు. నీటి నిల్వ ప్రాంతాలలో ఎప్పటికపుడు నివేదించాలని జడ్సీ స్నేహ శబరీష్ స్పష్టం చేసారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పలు విభాగాలతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )** లోక కళ్యాణం కోసం దేవస్థానం (19న ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగాప్రతబుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవవేడుకలు

## అన్నిదానాలకన్న రక్తదానం గొప్పది

### మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాని పురస్కరించుకోని మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండల కేంద్రంలోని లక్ష్మినగర్ లోని ఎస్.ఆర్. గార్డెన్స్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన రక్తదాన శిబిరాని ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలనుద్ధేశించి నియోజక వర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, ఎంపిపి ప్రశాంత్ రెడ్డి, మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, ఉప్పల రాజేశ్, న్యాయవాది జీవన్ రావ్, బానీ, నరేశ్, హావేళిఘణపురం మండల నాయకులు పరుశురాం గౌడ్, అక్బర్, రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రబాత్ రావ్, కౌన్సిలర్ లు, అమరసేనా రెడ్డి, దేమ యాదగిరి, బైరం కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేశ్ రెడ్డి, నిజాంపేట ఎంపిపి సిద్దిరాములు, చిన్నశంకరంపేట మండల నాయకులు సాప సత్యనారాయణ, శ్రీమాన్ రెడ్డి, అంజిరెడ్డి, మేడి నగేశ్, అంజనేయులు, గూడూరి క్రిష్ణ, మధుసూదన్ రావ్, అమీర్, ముజాబిల్, రమేశ్, అశోక్, గంగాధర్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, పేరూర్ శంకర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మహిళాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మహిళల అభ్యున్నతే ప్రభుత్వా లక్ష్యం అని ,పేద ఆడ పిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి అని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు. నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల యొక్క వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని,ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదువుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఇట్టి నగదు ప్రోత్సాహకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది, తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద ,ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచని ,ఇది బాల్య వివాహాలను నిర్మూలించడానికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్యం పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ.100116/- ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,రాజకీయ నాయకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి

## - మండల వైద్యాధికారి హరికిషన్

### - నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### - ప్రతి చిన్నారికి నులిపురుగు మాత్రలు వేయడం తప్పనిసరి



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండల పరిధిలోని వెంచర్ల, కొత్తూరు మున్సిపాలిటీ పరిధి లో, కొత్తూరు జెడ్పిహెచ్ఎస్ లో గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు చిన్నారులకు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వైద్యాధికారి తెలిపారు.



20-06-2024 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, చిన్నారుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని మండల వైద్యాధికారి హరికృష్ణ సూచించారు. ప్రతి ఒక్క చిన్నారికి రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరికి నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి అని తెలిపారు.

# పేరుకే కూల్చివేతలు
# తిరిగి యధావిధిగా నిర్మాణాలు

**- ఏసీపి ఆదేశాలను లెక్కచేయని చైన్ మెన్‌లు - తూతూ మంత్రంగా కూల్చివేతలు మామూళ్లే కారణమా.?**
**- అధికారుల ఆదేశాలు లెక్కచేయని అక్రమ నిర్మాణదారులు**





**సీతాఫలామండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలమండి డివిజన్లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. అటు అధికారులకు, ఇటు ప్రజాప్రతినిధులకు కావాల్సింది ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడకుండా అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మేడి బావిలోని ఎదురింటి నెంబర్ 12-10-587/4/ఎ/ 1 అక్రమ నిర్మాణానికి రెండంతస్తుల అనుమతి తీసుకొని ఏకంగా 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఒక్కసారి తూతూ మంత్రంగా కూల్చివేశారు. ఇదే అదనుగా అక్రమ నిర్మాణదారుడు అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా కూల్చివేసిన పనులను మరుసటి రోజు నుండి ప్రారంభించి అధికారులకే సవాల్ విసురుతున్నారా.? దమ్ముంటే మళ్ళీ కూల్చి వేయండి అన్నట్లుగా మారింది వ్యవహారం. దానితో నిర్మాణదారుడు విసురుతున్న సవాల్ కు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తలదించుకుంటున్నారు. ఎందుకంటే ముందుగానే ఈ అక్రమ నిర్మాణదారుని దగ్గర నుండి లక్షలలో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకోసమే కూల్చివేతను సైతం తూతూ మంత్రంగా చేశారని వాస్తవానికి కూల్చివేతలు చేయాలంటే గ్యాస్ కట్టర్లు, డ్రిల్లింగ్ మిషన్లతో పిల్లర్లను, ఎలివేషన్ కూల్చివేయాలి గ్యాస్ కట్టర్ తో కట్ చేయాలి కానీ ఇక్కడ అధికారులు సిబ్బంది లాలూచీ తో ఆలాంటి కూల్చివేతలు చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దానికి తోడు ఏసిపి రజితబి నిబంధనల ప్రకారం కూల్చివేత్తలు చేస్తున్న చైన్ మెన్లు ఆమెకు సహకరిస్తాలేరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే చైన్ మెన్ లు అక్రమ నిర్మాణదారులతో ముందుగానే చేతులు కలిపి కావలసిన లంచాలు తీసుకొని పూర్తిస్థాయిలో కూల్చివేతలు చేయకుండా అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్రమ నిర్మాణదారునికి అక్రమ నిర్మాణం ఒకసారి కూల్చివేస్తే తిరిగి నిర్మాణ పనులు చేయకూడదు చేస్తే జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం వాళ్ల పై కేసులు నమోదు చేయవచ్చు, లేదా ఆ భవనాన్ని సీజ్ చేయవచ్చు, తిరిగి నిర్మాణ భవనమును కూల్చవచ్చు కానీ అలా చేయడం లేదు. ఎందుకంటే అధికారులు అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ పరిధిలో చైన్ మెన్ లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. అక్రమ నిర్మాణాలకు వాళ్లు పూర్తి సహకారం అందించడం వల్లనే ఇంత భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవి కిరణ్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రజాప్రశ్న

అక్రమ నిర్మాణాలపై జెడ్ సి స్పందన ఏది.?

## స్కూల్ విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టే పని మహిళా సంఘాలకే అప్పగిస్తాం
**- మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి(ప్రశ్న న్యూస్)** తెలంగాణ లో స్థాపించ బడిన నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్ ) లేబర్ డిపార్ట్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంథని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో మంచి నైపుణ్యం గల వ్యక్తులు విద్యా వంతుల కంటే అధికంగా ఆదాయం సంపాదిస్తున్నారని, మంచి నైపుణ్యత ఉంటే మెరుగైన ఆదాయం సాధ్యమవుతుం దని రాష్ట్ర ఐటి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి మంథనిలోని తన క్యాంపు కార్యాలయంలో న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళలకు మంచి నైపు ణ్యం ఉంటే దేశ,విదేశాలలో మంచి ఆదాయంతో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తా యని అన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ చదివిన గ్రాడ్యుయేట్ ల కంటే శిక్షణ పొంది నైపుణ్యం కల్గిన ప్లంబర్, కార్పెంటర్ మొదలగు వృత్తుల వారు అధికంగా సంపాదిస్తున్నా రని మంత్రి తెలిపారు. కుట్టు మిషన్లలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు కుట్టు మిషన్ ఉచితంగా పంపిణీ చేస్తామని,ప్రభుత్వం తరపున అవకాశం ఉన్న మేరకు మహిళా సంఘాలకు దుస్తులను కుట్టే ఆర్డర్లు అందిస్తామని, స్కూల్ విద్యార్థుల ఏకరూప దుస్తులను సైతం మహిళా సంఘాల చేతనే కుట్టించా మని మంత్రి పేర్కొన్నారు. యువతకు మంచి నైపుణ్యాలతో శిక్షణ అందించే దిశగా పెద్దపల్లిలో టాస్క్ కేంద్రం ఏర్పాటు చేశామని, అదేవిధంగా మంథనిలో సైతం ట్రేడ్స్ సంబంధిత శిక్షణా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా సాధికారత దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్ర మంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమ, మంథిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ,2,500 పంపిణీకి సిద్ధం...

**హైదరాబాద్ :** ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీల అమలుపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. అర్హులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ప్రతినెలా రూ.2,500 అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ అంశంపై మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. అర్హులైన మహిళల ఖాతాల్లో ప్రతినెలా రూ.2,500 చొప్పున త్వరలో జమ చేస్తామని ప్రకటించారు. ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లిస్తామని తెలిపారు.విపక్షాల ఒత్తిడి నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే సీఎం రేవంత్‌రెడ్డి శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. త్వరలో నిర్వహించబోయే కేబినెట్ భేటీలో కొన్ని పథకాలకు ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ప్రధానంగా రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను కూడా అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా మహిళలకు ప్రతినెలా రూ.2,500 చెల్లించే అంశంపై కసరత్తు చేస్తున్నారు.ఇక మహిళలకు రూ.2,500 అందించే పథకానికి కూడా తెల్ల రేషన్‌కార్డును తప్పనిసరి. ఇప్పటికే గ్యాస్, గృహజ్యోతి పథకాలను తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికే ప్రభుత్వం అందిస్తోంది. ఈ క్రమంలో త్వరలో అమలు చేసే ఆర్థికసాయం పథకం కూడా తెల్ల రేషన్‌కార్డు ఉన్న మహిళలకే ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మరోవైపు అర్హుల ఎంపిక విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థికసాయం, ఫింఛన్లు పొందని వారికి మాత్రమే ఈ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూలై నుంచి దీనిని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఆరోగ్యాన్ని పెంపొందించే గ్లూబెర్రీ

**- సీజనల్ పండు తినండి ఆరోగ్యానికి మంచిది**
**- రోజుకు 10 కాయలు మాత్రమే తింటే చాలు**

నా చిన్నప్పుడు మా ఊరు చుట్టూ ఉన్న అడవులలోకి ఫ్రెండ్స్ తో వెళ్ళేవాళ్ళం ఇక్కడ మీకు కనిపిస్తున్న పళ్ళు నక్కెర కాయలు లేదా బంకకాయలు,వీటిని మేము చెట్టు దగ్గరే తినేవాళ్ళ%శీ%. వీటిని ఇంగ్లీష్ లో గ్లూబెర్రీ, కార్డియా అని హిందీలో లాసొర, గుండా అంటారు.బోరాగినిస్ కుటుంబానికి చెందినది.సాధారణంగా మనకి ఆరోగ్యం మెరుగుపడాలి అంటే వెంటనే గురుతొచ్చేది పళ్ళు ఇక మార్కెట్ లో దొరికే పళ్ళు ఎలాగూ రకరకాల రసాయనాలు వేసి ఉంటున్నాయి.కానీ ఈ నక్కెర కాయలు లాంటివి మనకు ఆరోగ్యాన్ని ఇచ్చి సీజన్ లో మాత్రమే దొరికే ప్రకృతి ఇచ్చిన వరాలు.ఈ పళ్ళు రుచికి తీపి వగరు గోరంత పులుపు కలిపి ఉంటాయి.కోసినప్పుడు ఆకులతో కలిపి కోయాలి లేదంటే చెట్టుదగ్గర కోసి ఇంటికొచ్చేసరికి కాయలు చేదు అవుతాయి.ఈ పళ్ళ ఉపయోగాలు తెలుసుకుందాంషుగర్ తగ్గించటానికి, మస్క్యులర్ డిస్ట్రోఫీ (కండరాల క్షీణత ) వ్యాధిని తగ్గించటానికి, మలబద్ధకానికి, కడుపు ఉబ్బరం, అజీర్ణము,మోకాళ్ళ గుజ్జు పెరగటానికి, నొప్పులకు,అన్ని రకాల వాపులకు, జలుబు దగ్గు ఆయాసం, పురుషులలో శృంగార సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగ పడతాయి అలా అని ఎక్కువ కాయలు తినకూడదు రోజుకు 10 కాయలు మాత్రమే తినాలి. ఇక ఈ చెట్టు ఆకులు మెత్తగా నూరి తలకు పట్టిస్తే అన్ని రకాల తలనొప్పులు పోతాయి ఈ ఆకు కషాయం తాగితే అమీబియాసిస్ తగ్గిపోతుంది. ఇక ఈ చెట్టు బెరడు కషాయం తాగితే స్త్రీ లలో గర్భాశయ సమస్యలు మెనోపాజ్ తరవాత వచ్చే ఇబ్బందులు మన దరిచేరవు, బెరడు మెత్తగా చేసి చర్మవ్యాధులకు రాస్తే తగ్గుముఖం పడతాయి, బెరడు కషాయం పుక్కిలిస్తే నోటి పూత తగ్గుతుంది.గింజలు మెత్తగా చేసి రాస్తే దురదలు తాగ్గుతాయి.సహజంగా దొరికే పళ్ళను తినండి శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకొండి. సుధ కొనకళ్ళ అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు సుధ కొనకళ్ళ హెర్బల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సత్తుపల్లి 9704242156



# సెంట్రల్ కరప్షన్ స్టేషన్

**హైదరాబాద్ :** హైదరాబాద్ పోలీస్ విభాగంలో అత్యంత కీలకమైనది సిసిఎస్ విభాగం. ఇందులో కోట్ల రూపాయల స్కామ్?కు పాల్పడిన కేసులో దర్యాప్తు జరుగుతోంది. సీసీఎస్ కేంద్రంగా సాగుతున్న దందాలను చూస్తుంటే అవినీతికి అడ్డూ అదుపు లేదనిపిస్తోంది. పోలీస్ శాఖలో వందల కోట్ల స్కాం ఫైల్స్ మిస్ అవుతున్నాయి. అందుకు సీసీఎస్ పోలీస్ స్టేషన్ అడ్డాగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు వాటిని మిస్ యూజ్ చేస్తున్నారు. చార్జిషీట్ వేయడంలో అలస్యం చేస్తూ, కోట్ల రూపాయల లంచం తీసుకుంటున్నారు. కేసును వీక్ చేయడానికి ఓ లెక్క, తప్పించడానికి మరో లెక్క, ఇలా అవినీతిని పంచుకుంటున్నారు. ట్విస్ట్ ఏంటంటే, బాధితుల తరుపున కూడా డబ్బులు తీసుకోవడం ఇక్కడి స్పెషల్. అందుకే ఏసీపీ ఉమామహేశ్వర్ రావు విచారణలో ఎన్నో విషయాలు బట్టబయలు అయ్యాయి. అల్వాల్ ఏరియాలో దొరికిన 30 లక్షలు ఓ ఎస్పీ స్థాయి అధికారివి అని తెలిసింది. సందీప్ అనే అధికారికి ఈయనకు మధ్య బినామీ లావాదేవీలు ఉన్నాయి. ఈయన కాస్ట్ ఏరియాలో డీసీపీగా చేయడం, కేసులు వస్తే, అక్కడ నుంచి హైదరాబాద్ సీసీఎస్‌కి వెళ్లడం, అక్కడ రాయబారం నడిపించడం లాంటివి ఎన్నో జరిగాయని పోలీసుల విచారణలో తేలింది. కోట్లాది రూపాయలు తీసుకుని సెటిల్మెంట్స్ చేయడమే పనిగా ఇన్నాళ్లూ సీసీఎస్‌ని వాడుకున్న అధికారులు ఉన్నారంటే పోలీస్ వ్యవస్థ ఎంతగా దిగజారిందో అర్థమవుతోంది.ఇటీవల కాలంలో వరుసగా రియల్ ఎస్టేట్ ఫ్రాడ్లు, ఫ్రీ లాంచ్ ఆఫర్ మోసాల పేరుతో జరుగుతున్న వేలకోట్ల రూపాయల స్కాములకు సంబంధించిన దర్యాప్తు సీసీఎస్ అధికారులు చేస్తున్నారు. ఈ క్రమంలో తమకు న్యాయం చేస్తారని వందల మంది బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్న తరుణంలో కొందరు పోలీస్ అధికారులు తప్పుదోవ పడుతున్నారు. ఏకంగా బాధితుల దగ్గరే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా పోలీసుల చర్య చూసి బాధితులు న్యాయం కోసం వెళ్లి అన్యాయం అయిపోయామంటూ లబోదిబోమంటున్నారు.సిసిఎస్?లో ఇటీవల వరుసగా జరుగుతున్న ఘటనలే ఇందుకు నిదర్శనం. సాహితీన్ఫ్రాస్ట్ స్కామ్?తో పాటు పలు రకాల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులను సిసిఎస్ విభాగంలోని అన్ని టీములు దర్యాప్తు చేస్తున్నాయి. వేలకోట్ల రూపాయలతో ముడిపడి ఉన్న కేసులు కావటంతో దర్యాప్తు పూర్తి చేసేందుకు సహజంగానే సమయం పడుతుంది. దీన్ని క్యాష్ చేసుకునేందుకు కొందరు పోలీస్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఏదో ఒక కారణం చెప్పి బాధితుల దగ్గర నుండి డబ్బులు కోరుతున్నారు. మరికొన్ని ప్రాపర్టీకి సంబంధించిన వ్యవహారాల్లో ఇద్దరి మధ్య సెటిల్మెంట్ చేసేందుకు ప్రయత్నిస్తూ కోట్ల రూపాయలు తమ వెనుక వేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇటీవల కాలంలో వరుసగా అవినీతి అధికారుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. ఒకవైపు ఏసీబీ దూకుడు చూసైనా సిసిఎస్?లో ఉన్న కొందరు అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాలేదు. యదేచ్ఛగా బాధితుల నుండి కోట్ల రూపాయల డబ్బులు లంచం రూపంలో స్వీకరిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం సిసిఎస్ ఏసిపిగా ఉన్న ఉమామహేశ్వరరావు వ్యవహారం అందరికీ తెలిసిందే. కీలకమైన కేసుల దర్యాప్తు చేస్తున్న అధికారిగా ఉన్న ఉమామహేశ్వరరావు ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అతనికి మించి అక్రమాస్తులకు కూడా పెట్టుకున్నారు అనే ఆరోపణలతో ఆయనను ఏసిబి అరెస్టు చేసింది. ఇక తాజాగా ఒక సివిల్ వివాదంలో సిసిఎస్ పోలీసులు తల దూర్చారు. ఇరు పార్టీలు సెటిల్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిసిన కేసు నమోదు చేశారు. కేసు క్లోజ్ చేయాలంటే 15 లక్షల రూపాయలు ఇవ్వాలని సిసిఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్ డిమాండ్ చేశాడు. లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా ఏసీబీ అధికారులు పట్టుకునే ప్రయత్నం చేయగా ఆయన పరుగులు తీశాడు. ఏకంగా మెయిన్ రోడ్డులోనే ఇంత భారీ మొత్తంలో లంచాన్ని స్వీకరించేందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిద్ధమయ్యాడు.ఇలా కీలక కేసులు దర్యాప్తు చేస్తున్న సిసిఎస్ విభాగంలో అధికారులు అవినీతి బాట పట్టడం ప్రజల్లో గందరగోళానికి గురిచేస్తుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ కాస్త సెంట్రల్ కరప్షన్ స్టేషన్?గా మారిందనే విమర్శలు వస్తున్నాయి. దీంతో తమకు న్యాయం జరుగుతుందో లేదో అనే ఆందోళనలో బాధితులు ఉన్నారు. సిసిఎస్ మాజీ ఏసిపి ఉమామహేశ్వరరావు సిసిఎస్?లో అన్నీతానై నడిపించాడు. కీలక కేసులు మొత్తం తన దగ్గరికి వచ్చేలా పావులు కదిపాడు. ఇక ఆయన బాటలోనే మరి కొంతమంది అధికారులు అవినీతిమయంగా ఉన్నట్లు ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. సిసిఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్ కేసులోనూ ఏసీపీలపై ఆరోపణలు వస్తున్నాయి. సుధాకర్ పైస్థాయి అధికారిగా ఉన్న ఏసీపీ రామ్ రెడ్డి పైన ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. సీపీ శ్రీనివాస్ రెడ్డి, డీసీపీ శ్వేత హానెస్ట్‌గా ఉంటే సరిపోదు.

కిందిస్థాయి సిబ్బందిని అలర్ట్ చేసి హానెస్ట్‌గా ఉంచాలనే మాట వినిపిస్తోంది. మొన్న ఏసీపీ ఉమామహేశ్వర్ రావు, ఇప్పుడు ఇన్స్పెక్టర్ సుధాకర్, తర్వాత మరో అధికారి, ఇలా లంచాలు మేస్తూ పోతే ఎలా ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలనే సూచన సర్వత్రా వినిపిస్తోంది.బాధితుడు దగ్గర దొరికిన ఫోన్ రికార్డింగ్లో తన పైస్థాయి అధికారులకు కూడా ఇవ్వాల్సిందిగా ఇన్స్పెక్టర్ మాట్లాడిన కాల్ రికార్డింగ్‌ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే వ్యవహారంలో ఏసీపీ రామ్ రెడ్డిని సైతం ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## పవర్..వార్.. షురూ...

**హైదరాబాద్ :** తెలంగాణలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ చేపడుతున్న జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్, విద్యుత్ శాఖ అధికారి, నాటి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేత కె. రఘు కమిషన్ ముందు హాజరై నాటి పరిస్థితులను కమిషన్ దృష్టికి తెచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల ఒంటెత్తు పోకడలు, అనాలోచిత, తొందరపాటు నిర్ణయాల కారణంగా విద్యుత్ కొనుగోళ్ల మొదలు, నూతన విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం వంటి పలు అంశాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని వారు కమిషన్‌కు వివరించారు. బీఆర్కే భవన్‌లో కమిషన్ కార్యాలయంలో కమిషన్ ముందు హాజరైన వీరు పలు అంశాలపై సమాచారమిచ్చారు.కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద గోదావరి తీరంలో 1,080 మెగావాట్ల భద్రాద్రి విద్యుత్ ప్లాంటు.. ఏపీలో నిర్మిస్తున్న పోలవరం పూర్తయితే మునిగే ప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించినా వినలేదన్నారు. భవిష్యత్తులో గోదావరికి భారీ వరద వచ్చినా ప్లాంటు మునుగుతుందని ఇంజనీర్లు చెప్పినా, వరద రక్షణ గోడలు కడతామన్నారని చెప్పారు. అనుకున్నట్లుగా 2020 ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో భద్రాద్రి విద్యుత్ కేంద్రంలోపలికీ నీరు చేరిందని ఆయన గుర్తుచేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు టెండర్లు వేయకుండా బీహెచ్‌ఈఎల్‌కు కాం ట్రాక్ట్ ఇవ్వడం, ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళు తుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టి సారించటం వంటి అంశాలను కమిషన్ ముందు లేవనెత్తినట్లు తెలుస్తోంది.నాటి కేంద్ర ప్రభుత్వం చెప్పినా వినకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హడావుడిగా 1000 మెగావాట్ల అదనపు విద్యుత్ కొనుగోలు కోసం ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందాలు చేసుకున్నారనీ, ఈ కొనుగోలుకు ఈఆర్సీ అనుమతి లేకపోయినా, ఉందని అబద్ధాలు చెప్పారని ఆయన కమిషన్ దృష్టికి తెచ్చారు. తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ ఒప్పందం రద్దు చేసుకుందనీ, ఆ అనాలోచిత నిర్ణయంతో ప్రభుత్వంపై కోట్లాది రూపాయల అదనపు భారం పడిందని తెలిపారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారి, జేఏసీ నేత కె. రఘు కమిషన్‌ను కలిసి అనేక అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్‌తో విద్యుత్ కొనుగోలు విషయంలో పాత విధానాలను పక్కనబెట్టిన తీరును కమిషన్‌కు వివరించినట్లు తెలుస్తోంది. వెయ్యి మెగావాట్ల ఒప్పందం జరిగితే ఆ సరఫరాయే సరిగా జరగలేదనీ, అదనంగా మరో వెయ్యి మెగావాట్ల విద్యుత్ కోసం హడావుడిగా ఒప్పందం చేసుకున్నారనీ, తర్వాత తప్పు తెలుసుకుని ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ప్రయత్నించినా అది సాధ్యపడలేదని, గత ప్రభుత్వ నిర్వాకంతో రూ. 2600 కోట్ల మేర ఖజానా మీద భారంపడిన విషయాన్ని గణాంకాలతో సహా వివరించారు. టెండర్లకు వెళ్లకుండా ఏకపక్షంగా కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని ఆమోదించొద్దని ఆనాడే తాను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్‌ఈఆర్‌సీ)కి 10 పేజీల విజ్ఞప్తి లేఖను అందించానని గుర్తుచేశారు.భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌లో సబ్ క్రిటికల్ టెక్నాలజీ అనేది రాష్ట్ర ప్రభుత్వం ఛాయిస్ కాదనీ, 2010లో డిజైన్ చేసిన యంత్రాలను, టెక్నాలజీని బీహెచ్‌ఈఎల్ సంస్థ.. ప్రభుత్వానికి అంటగట్టిందని, ఇవేవీ నేటి అవసరాలకు పనికొచ్చేవి కాదని తెలిపారు. అసలు ప్లాంటు నిర్మించ తలపెట్టిన లొకేషన్ కూడా సరైనది కాదనీ, పర్యావరణ అంశాలను గాలికొదిలేశారని, గోదావరికి వరద వస్తే ప్లాంటు మునగటం ఖాయమని వివరించారు. యాదాద్రి విషయంలోనూ ఇవే తప్పులు జరిగాయని, నిపుణుల మాటను పక్కనబెట్టి బొగ్గు గనులు లేని చోట ప్లాంటు ఆరంభించారనీ, దీనివల్ల రవాణా చార్జీల భారం పెరిగిందని తెలిపారు. 2016లోనే భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల విషయంలో ప్రభుత్వ నిర్ణయాలు సరికావంటూ రెగ్యులేటరీ కమిషన్ ముందు మొత్తుకున్నా లాభం లేపోయిందన్నారు. దీనివల్ల వేల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.

# ఫ్యాన్‌కు ఉక్కపోత

**విజయవాడ :** 2019లో 151.. 2024లో 11.. ఇది వైసీపీ పార్టీ సీట్ల లెక్క. ఆస్మాన్.. జమీన్ ఫరక్ ఉంది ఈ లెక్కలో.. అప్పుడేమో ఎవరిని లెక్క చేయని ఆ పార్టీ నేతలు, అధినేతకు.. ఇప్పుడు పరిస్థితులు కంప్లీట్ అపోజిట్‌గా మారిపోయాయి. ఈ అవకాశాన్ని హండ్రెడ్ పర్సెంట్ ఉపయోగించుకుంటోంది అధికార టీడీపీ పార్టీ.. గడచిన ఐదేళ్లలో వారు చేసిన ఒక్కో వ్యవహారాన్ని పక్కా ఆధారాలతో సహా బయటపెడుతుంది. దీంతో జనాల్లో ఇప్పటికే పలుచైన వైసీపీ పార్టీ పరువు.. పూర్తిగా గంగలో కలిసే పరిస్థితి వచ్చింది.రుషికొండపై భారీ భవనం నిర్మాణం.. నిజంగా ఈ భవనాన్ని ఎందుకు నిర్మించారు? ఎవరు నిర్మించారు? ఎవరికోసం నిర్మించారు? ఈ విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచింది అప్పటి వైసీపీ ప్రభుత్వం. ఇప్పుడిదే ఆ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. నిజానికి జగన్ పర్సనల్ విషయాలతో పాటు.. ఇలా ప్రభుత్వానికి అంటే ప్రజలకు సంబంధించిన విషయాలపై చాలా సీక్రెట్‌గా ఉంచారు. దీంతో ఆ కొండపై నిర్మించే భవనంలో ఏముందా? అనే క్యూరియాసిటీ జనాల్లో పెరిగింది. నిజానికి జగన్ ఓడిపోకపోయింటే అందులో ఏముంది? అనేది ఎప్పటికీ తెలిసేది కాదు.కానీ ఇప్పుడు ఓటమితో టీడీపీ.. ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంది. ఆ ప్యాలెస్ వివరాలను ప్రజలకు రివీల్ చేసింది. దీంతో.. ఇంత ఖర్చు పెట్టి జగన్ నిర్మించారా అనే విషయం ప్రజల్లోకి వెళ్లింది. అయితే ఇది జగన్ తన కోసమే నిర్మించుకున్నారన్న ప్రచారం గట్టిగానే జరుగుతుంది. కానీ అది ప్రభుత్వ ఆస్తి అనడంలో ఎలాంటి డౌట్ లేదు. కానీ అసలే పీకల్లోతూ అప్పుల్లో కూరుకుపోయిన సమయంలో ఇన్ని వందల కోట్ల ఖర్చు పెట్టి ఇంత భారీ భవనం నిర్మించడం అవసరమా? అది కూడా జగన్ నివసించేందుకు ఎందుకు? ప్రజాధనాన్ని జగన్ ఎందుకు వృథా చేశారు? ఇంత భారీ హంగు, ఆర్భాటం ఎందుకు? ఇలా అనేక ప్రశ్నలు మొదలయ్యాయి.ఇన్నాళ్ల పాటు తాడేపల్లి ఏరియా మొత్తం ఆంక్షల వలయంలో ఉండేది. అటు వైపు సీఎం, వైసీపీ వారికి తప్ప.. సామాన్య జనం అడుగు పెట్టేందుకు అవకాశం కూడా ఉండేది కాదు. అఫ్‌కోర్స్ సీఎం ఉండే చోట కొన్ని ఆంక్షలు ఉంటాయి. కానీ.. ఈ ఆంక్షల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు సామాన్య ప్రజలు. కానీ ఆంక్షలు ఎత్తివేస్తూ టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఉండవల్లి నుంచి మంగళగిరికి వెళ్లే విశాలమైన రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో తాడేపల్లిలో ప్రజలకు దారి కష్టాలు తీరాయి. కృష్ణా పశ్చిమ డెల్టా కాలువ కట్ట రోడ్డు, కట్ట దిగువనున్న మార్గాల్లో రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. గతంలో సీతానగరం నుంచి రేవేంద్రపాడుకు కాలువ కట్ట మార్గంలో వెళ్లేవారు. 1.5 కిలోమీటర్లు వెళ్లాల్సిన ఊరికి ఐదు కిలోమీటర్ల వెళ్లాల్సి వచ్చేది.ఇప్పుడు బారికెడ్ల తొలగింపు.. ఆంక్షల ఎత్తివేతతో ప్రజల కష్టాలకు చెక్ పడ్డట్టైంది. ఇవన్నీ బయటికి కనిపించని విషయాలు. అయితే ఇప్పుడు వైసీపీ పెద్దలు కొన్ని కనిపించని శక్తులు, భయాలతో యుద్ధం చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం టీడీపీ టార్గెట్ వైసీపీని భూస్థాపితం చేయడం. అంటే బయటికి చెప్పడం లేదు.. కానీ ఆ పార్టీ నేతల ఉద్దేశం అదే.. ఇప్పటికే కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు ఆ పార్టీలో.. అయితే ఇప్పుడు ఆ ఎమ్మెల్యేలు.. మిగిలిన ఎమ్మెల్సీలు కూడా టీడీపీలో చేరబోతున్నారన్న ప్రచారం మొదలైంది. దీంతో వైసీపీ నేతల్లో కాస్త టెన్షన్ మొదలైంది. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు వైసీపీని వీడారు. ఇప్పుడు ఓడిపోవడం.. టీడీపీ రివె?ంజ్ పాలిటిక్స్ చేస్తుందన్న భయాలు. తప్పు జగన్ చేస్తే తాము ఎందుకు శిక్ష అనుభవించాలన్న ఆలోచనలు.ఇలా రకరకాల ఆలోచనలతో ఎటూ తేల్చుకోలేని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్టు తెలుస్తోంది. అనవసరంగా ప్రభుత్వ పెద్దల ఆగ్రహాలకు బలికావడం ఎందుకు అనే థాట్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. దీంతో వైసీపీ పెద్దలు ఉన్నవారిని కాపాడుకోవడంపై ప్రస్తుతం ఫుల్ ఫోకస్ చేసినట్టు కనిపిస్తోంది. అయితే ఎమ్మెల్యేల కంటే ఎమ్మెల్సీలను కాపాడుకోవడం ఇప్పుడు వైసీపీకి చాలా అవసరం. ఎందుకంటే ప్రస్తుతం వైసీపీకి అంతో ఇంతో పట్టు ఉన్నది అంటే అది కేవలం మండలిలోనే.. సో.. ఎమ్మెల్సీలు కనక జగన్ చేజారిపోతే.. ఇక చట్టసభల్లో వైసీపీ అనే పేరు కనుమరుగైపోతుంది. అందుకే గతంలో మండలి దండగ అనే స్టేట్‌మెంట్స్‌ను పక్కన పెట్టి.. ఇటీవల తన ఫోకస్‌ను ఎమ్మెల్సీలపైకి షిఫ్ట్ చేశారు జగన్.. వారితో భేటీ నిర్వహించారు. పోరాటం అప్పుడే అయిపోలేదు అని హిత భోధ చేశారు.వైసీపీ నేతలను కంగారు పెట్టే మరో అంశం రెడ్ బుక్.. విపక్షంలో ఉన్నప్పటి నుంచి ఈ రెడ్ బుక్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు లోకేష్. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన ఒక్కో నేత, అధికారి పేరును తాను నోట్ చేసుకున్నానని అధికారంలోకి రాగానే అందరిపై చర్యలు తీసుకుంటామన్నారు.. సో ఇప్పుడు కూడా అదే మాట చెబుతున్నారు.. రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుందన్నారు. అంతేకాదు తాము చాలా సంయమనంగా వ్యవహరిస్తున్నామంటున్నారు లోకేష్.కానీ టీడీపీ మాత్రం పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళుతున్నట్టు కనిపిస్తుంది. సామ, దాన, బేధ, దండోపాయాలు అన్నట్టుగా వైసీపీని చుట్టుముడుతోంది. ఇటు ప్రజల్లో ప్రభుత్వంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు.. చేసిన పనులను ప్రజల్లో ఎండగడుతూనే.. కేసుల చిక్కువలను సిద్ధం చేస్తోంది. అయితే.. ఇది ఆరంభం మాత్రమే.. ముందు ముందు ఫ్యాన్ పార్టీకి భరించలేనంత ఉక్కపోత ఖాయం.

## అమూల్ పోయె...హెరిటేజ్ వచ్చె

**విశాఖపట్టణం :** సహకార డెయిరీలను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో జగన్ సర్కార్ పాలవెల్లువ పేరుతో ఒక పథకాన్ని ప్రారంభించింది. పాడి రైతుల నుంచి పాల సేకరణ చేపట్టింది.ఈ బాధ్యతలను అమూల్ కంపెనీకి అప్పగించింది. పాడి రైతుల సంఘాలు ఏర్పాటు చేసి వారి పేరున బ్యాంక్ ఖాతాలను తెరిపించారు. సహకార బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్భాటంగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే ఇవి మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేయలేదు. హెరిటేజ్, తిరుమల, విశాఖ డెయిరీ వంటి సహకార సంస్థలను దెబ్బతీయాలని వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఇతర డెయిరీలు పాలు పోసే రైతుల పిల్లలకు విద్య, వారి కుటుంబాలకు వైద్యం, పాడి పశువులకు దాణాను రాయితీపై అందిస్తున్నాయి. పశువులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాయి. అమూల్ సంస్థ ఇవేవీ అమలు చేయలేదు. అందుకే పాలు పోసే రైతుల సంఖ్య తగ్గిపోయింది. ఫలితంగా కేంద్రాలు మూతపడ్డాయి.అనకాపల్లి జిల్లాలో పాల సేకరణ అధికం. పాడి రైతులకు కూడా ఎక్కువగా ఉంటారు. ఈ జిల్లా వ్యాప్తంగా 305 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ అందులో 55 కేంద్రాలు మూతపడ్డాయి. పాలు పోయడానికి రైతులు ముందుకు రాకపోవడంతో మరో 29 కేంద్రాలు తలుపులే తెరుచుకోలేదు. గతంలో రోజుకు 50 వేల లీటర్ల పాలు రాగా.. ప్రస్తుతం 37,600 లీటర్లు మాత్రమే వస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పైగా కేంద్రాలను పంచాయితీ భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితేఖర్చంతా తాము మోస్తున్నట్లు అమూల్ చెబుతుండగా.. సర్పంచులు మాత్రం తమపై భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల విద్యుత్ చార్జీల బిల్లులు కూడా పెండింగ్లో ఉండిపోయాయని చెబుతున్నారు.సహకార రంగంలో ఉన్న విశాఖ, హెరిటేజ్, తిరుమల వంటి డెయిరీలు రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహకాలు అందిస్తాయి. పాల సేకరణ పెంపొందించుకునేందుకుగాను బోనస్ లు, ఇతరత్రా రాయితీలు ప్రకటించేవి. పాడి రైతుల కుటుంబాల్లో చదువు, ఆరోగ్యం, వివాహాలకు ప్రోత్సాహం వంటి వాటిని అందిస్తూ వచ్చేవి. అయితే హెరిటేజ్ సంస్థ పై ఉన్న కోపంతో జగన్ సర్కార్ పాలవెల్లువను తెరపైకి తెచ్చింది. అమూల్ కు ఈ బాధ్యతను అప్పగించింది. కానీ నిర్వహణలో మాత్రం పూర్తిగా విఫలమైంది. కేవలం కొందరు పెద్దల జేబు నింపేందుకే అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మరి చంద్రబాబు సర్కార్ అమూల్ తో ఒప్పందం విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.అయితే ఈసారి ఏపీలో హెరిటేజ్ హవా ప్రారంభమవుతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. చంద్రబాబు కుటుంబ సభ్యులదే హెరిటేజ్ అన్న సంగతి తెలిసిందే. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే హెరిటేజ్ షేర్లు గణనీయంగా పెరిగాయి. జగన్ సర్కార్ తమను దెబ్బతీయడానికి అమూల్ సంస్థను తెరపైకి తెచ్చింది. కానీ అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఇప్పుడు వైసీపీ అధికారానికి దూరం కావడంతో అమూల్ కేంద్రాలు మూతపడనున్నాయి. దీంతో హెరిటేజ్ హవా ఒక రేంజ్ లో కొనసాగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో హెరిటేజ్ కోసమే ఎన్నో సహకార డెయిరీలను నిర్వీర్యం చేశారన్న విమర్శ చంద్రబాబుపై ఉంది. మరోసారి అటువంటి ప్రయత్నమే జరుగుతుందని విపక్షాలు సైతం అనుమానించడం ప్రారంభించాయి.

## లోకసభ స్పీకర్ పదవిపై టీడీపీ ఆశలు

**న్యూఢిల్లీ :** లోక్ సభ సమావేశాలకు రంగం సిద్ధమయింది. ఇప్పుడు అందరి దృష్టి లోక్ సభ స్పీకర్ ఎన్నికపై ఉంది. ఈ అంశంపై చర్చించేందుకు బీజేపీ సీనియర్ నేతలు సమావేశం అయ్యారు. స్పీకర్ ఎవరు .. ఏ పార్టీకి చాన్స్ ఇస్తారు అన్నదానిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ లోక్ సభ లో సొంత బలం లేకపోవడంతో మిత్రపక్షాల బలంతో ప్రభుత్వాన్ని నడుపుతోంది. అందుకే టీడీపీ, జేడీయూ తమకు స్పీకర్ పదవి కావాలని కోరుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. స్పీకర్ పదవిని టీడీపీకి ఆఫర్ చేశారని మొదట్లో ప్రచారం జరిగింది. కానీ టీడీపీ అధినేత ఎప్పుడూ ఈ అంశంపై మాట్లాడలేదు. పదవల కోసం తాము ఎలాంటి డిమాండ్లు పెట్టలేదని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కానీ జాతీయ మీడియాలో మాత్రం స్పీకర్ పదవి కావాలని అడుగుతున్నారని చెబుతున్నాయి. కానీ బీజేపీ మాత్రం సంకీర్ణ రాజకీయాల్లో స్పీకర్ పాత్ర అత్యంత కీలకం కాబట్టి స్పీకర్ పదవిని మిత్రపక్షాలకు ఇచ్చే ఉద్దేశం లేదని కావాలంటే డిప్యూటీ స్పీకర్ పదవిని ఇస్తామని ప్రతిపాదిస్తున్నట్లుగా చెబుతున్నారు. చంద్రబాబు కూడా స్పీకర్ పదవికి పట్టుబట్టే అవకాశం లేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. కానీ స్పీకర్ పదవి ఏపీకి దక్కే అవకాశాలు ఉన్నాయని ఢిల్లీలో పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. రాజమండ్రి లోక్ సభ సభ్యురాలు పురందేశ్వరి పేరును స్పీకర్ పదవికి పరిశీలిస్తున్నారని అంటున్నారు. ఒకప్పుడు నేషనల్ ఫ్రంట్ తో రాజకీయాల్లో చక్రం తిప్పి.. ఇందిరాగాంధీపై పోరాడిన ఎన్టీఆర్ కుమార్తె కావడంతో ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని భావిస్తున్నారు. పురందేశ్వరి ఎంపిక విషయంలో టీడీపీ కూడా అభ్యంతరం చెప్పకపోవచ్చని అంటున్నారు. అదే సమయంలో ఒడిషా నుంచి కూడా స్పీకర్ పదవికి రేసులో ఉన్న వారి పేర్లు బయటకు వస్తున్నాయి. బీజేపీకి చెందిన ఎంపి మహతాబ్ పేరు కూడా పరిశీలిస్తున్నారు. ఆయన బీజేడీలో చాలా కాలం ఉన్నారు. బీజేపీలో చేరి ఎంపీ అయ్యారు. అక్కడ మంచి మెజార్టీతో బీజేపీ అధికారంలోకి వచ్చింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఇండియా కూటమి పోటీ చేసే అవకాశాలు కనిపించడం లేదు. అయితే టీడీపీ అభ్యర్థిని నిలబెడితే మాత్రం మద్దతిస్తామని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు.

## వంద రూపాయిలకు చేరిన టమోట

**తిరుపతి :** మార్కెట్‌లో టమాటా రేట్లు భగ్గుమంటున్నాయి. టచ్ చేసి చూడు అంటూ టమాటా సవాల్ విసురుతోంది. టమాటా రేట్లకు మళ్లీ రెక్కలు వచ్చాయి. జనాలకు తినాలనే కోరిక ఉన్నా..టమాటాను కొనాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. స్టాక్ మార్కెట్‌ను మించి, బంగారం రేట్లను మించి వేరియేషన్స్ చూపిస్తోంది టమాటా. రెండు వారాల క్రితం కిలో 25 రూపాయలు ఉన్నా టమాటా, ఇప్పుడు ఏకంగా వంద రూపాయలకు చేరుకుంది. మార్కెట్‌లో సరిపడినంత స్టాక్ లేకపోవడంతో దేశవ్యాప్తంగా పలు చోట్ల టమాటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. మదనపల్లె హోల్‌సేల్ మార్కెట్‌లో 80 రూపాయలకు చేరిన కిలో టమాటా రేట్.. సెంచరీ దిశగా దూసుకెళ్తోంది. ఇక రిటైల్‌గా టమాటా ఆల్రెడీ సెంచరీ కొట్టేసింది. నిత్యావసరాల ధరలు కూడా పెరుగుతున్నప్పటికీ, వాటిని మించిన వేగంతో టమాటా దూసుకుపోతోంది. వేసవి కాలంలో కాస్తంత ఫర్వాలేదనిపించినప్పటికీ వర్షాకాలం వచ్చేసరికి మాత్రం కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. రెండు నెలల క్రితమే సరైన ధర లేదంటూ రైతులంతా టమాటాలను రోడ్డు మీద పారపోశారు. అయితే ప్రస్తుతం అదే టమాటా 100కు చేరువలో ఉంది.టమాటా రేట్లు ఆకాశానికి దూసుకుపోతుండడంతో, దాంతో కర్రీ చేయాలంటే వర్రీ తప్పట్లేదు. టమాటా ఏ 100 కావడంతో కిచెన్‌లో కల్లోలం మొదలైంది. గత వారం రోజులుగా మదనపల్లె మార్కెట్‌లో టమాటా ధర అత్యల్పంగా కిలో 41 రూపాయల నుంచి అత్యధికంగా 64 రూపాయల మధ్య ఉంది. ఇప్పుడు మాత్రం ం గ్రేడ్ టమాటాలు కిలో 69 నుంచి 80 రూపాయల వరకు పలుకుతోంది. ఇక ః గ్రేడ్ వెరైటీ రేటు 50 నుంచి 68 రూపాయల వరకు పలుకుతోంది. దిగుబడి తగ్గడం, వర్షాలకు సాగు దెబ్బ తినడంతో మేలు రకం టమాటాలకు డిమాండ్ పెరిగి రేట్లు కూడా పెరిగాయి. ఈ సీజన్ లో మదనపల్లి టమోటా మార్కెట్ కు సగటున దాదాపు 800 మెట్రిక్ టన్నుల టమోటా రావాల్సి ఉండగా, ఆ దిగుబడి సగానికి పడిపోయింది. రైతుల నుంచి 25 కిలోల టమాటా బుట్టను 1600 నుంచి 1900 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.ఇక ఇతర రాష్ట్రాల్లోని మార్కెట్ల పరిధిలో కూడా సరుకు తగ్గడంతో పాటు, దేశవ్యాప్తంగా అక్కడక్కడ వర్షాలు కురుస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో టమాటా దిగుబడి తగ్గింది.

దీంతో నాణ్యమైన సరుకు మార్కెట్‌కు రావడం లేదు. ఈ పరిస్థితులు ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. అందుకే మదనపల్లె మార్కెట్‌కు డిమాండ్ పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్‌కు డైలీ 600 టన్నుల నుంచి 750 టన్నుల మేరకు సరుకును రైతులు తీసుకొస్తున్నారు. అయితే ఇప్పుడు మాత్రం ఎగుమతికి అవసరమైన దాని కంటే తక్కువగా సరుకు వస్తోంది. మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రామాల నుంచి కేవలం 396 టన్నులు టమాటాలు మాత్రమే మార్కెట్‌కి వస్తోంది. దీంతో హోల్‌సేల్ మార్కెట్‌లోనే కిలో ధర 80 రూపాయలకి చేరుకుంది.ఇక టమాటాలతో పాటు ఇతర కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. కర్నూలు రైతు బజార్‌లో కిలో ఉల్లి 34 నుంచి 40 రూపాయలు పలుకుతోంది. ఇక టమాటా, పచ్చి మిర్చి రేట్లు కూడా మండిపోతున్నాయి. కిలో పచ్చిమిర్చి కిలో 70 నుంచి 84 రూపాయలు రేటు పలుకుతోంది. ఇప్పుడు పూర్తిగా అన్ సీజన్ కావడంతో కర్నూలు మార్కెట్‌కి ఉల్లి సరఫరా నిలిచిపోయింది. దీంతో మహారాష్ట్ర నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నారు వ్యాపారులుభారీగా పెరుగుతున్న టమాటా ధరలపై దృష్టి పెట్టింది ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ. ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టింది. చిత్తూరు జిల్లా నుంచి టమాటాలు కొని రైతు బజార్లలో విక్రయించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పది రోజుల్లో 30 టన్నుల టమాటాలు కొని, వాటిని కృష్ణా, గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల మార్కెట్లకు పంపిణీ చేయనున్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రతి జిల్లా అధికారి చేతిలో ఐదు లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఉంచనున్నారు. ఇక కూరగాయల రేట్లు పెరగడానికి వీల్లేదన్నారు ఏపీ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు.

అవసరమైతే బయట నుండి తెప్పించి రైతు బజార్లలో అందుబాటులో ఉంచి, ప్రజలకు తక్కువ ధరకే అందిస్తామన్నారు మంత్రి.టమాటా రేట్లు ఇంకా పెరిగే అవకాశం ఉందంటున్నారు. అదే ఇప్పుడు వినియోగదారుల గుండెల్లో గుబులు రేపుతోంది. టమాటా పరుగులకు ఫుల్ స్టాప్ పడుతుందో లేక బంగారం రేటులా ఎర్ర బంగారం రేట్లు కూడా ఇంకా పరుగులు తీస్తాయో చూడాలి.

## వైసీపీకి కాంగ్రెస్ టెన్షన్

**కడప :** ఏపిలో మాత్రం ఎవరూ ఊహించని విధంగా వైసిపిని కాంగ్రెస్ పార్టీ కమ్మేస్తుందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. వారి మధ్య ఏపీలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పెర్ఫార్మెన్స్ బాగుందనే అభిప్రాయాన్ని అగ్రనేతలు షర్మిల దగ్గర వ్యక్తం చేశారని ప్రచారం జరుగుతోంది. రాయలసీమలో మెజారిటీ ముస్లింల ఓట్లు కాంగ్రెస్‌కు పట్టాయి. సీమలో వైసీపీ ఘోర పరాభవానికి కాంగ్రెస్ కారణమని ఆ పార్టీ అధిష్టానం నమ్ముతోంది. రాష్ట్రవ్యాప్తంగా గతంలో తమకు సాంప్రదాయంగా ఉన్న ఓటు బ్యాంక్ మళ్లీ కాంగ్రెస్ వైపు మళ్లిందని అభిప్రాయపడుతున్నారు. ఈ ఐదేళ్లు కష్టపడితే.. 2029 నాటికి ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా.. సీట్లు కూడా తెచ్చుకోవచ్చనే ఆలోచనలో ఉన్నారు. దీంతో.. వైసీపీలో అసంతృప్తిగా ఉన్నవారికి గాలం వేసే పనిలో కాంగ్రెస్ పడింది.జగన్ నియంతృత్వ పోకడలతో ఉక్కపోతకు గురైనవారు, వైసీపీలోనే ఉంటే భవిష్యత్ శూన్యం అవుతుందని భావించిన వారు కాంగ్రెస్ వైపు చూస్తారని ఓ అంచనా. అలాంటివారిని డైరెక్ట్‌గా సంప్రదించాలని సోనియా, రాహుల్.. షర్మిలకు చెప్పినట్టు తెలుస్తోంది. తలకిందుల తపస్సు చేసినా వైసీపీ ఓటు బ్యాంక్ టీడీపీ, జనసేన, బీజేపీ వైపు సిఫ్ట్ అవ్వదు. ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా కాంగ్రెస్ తోనే ఉంటారు.కాంగ్రెస్ స్థానంలో వైసీపీ వచ్చింది కాబట్టి.. ఆ పార్టీ వైపు సిఫ్ట్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ బలపడితే.. ఆ ఓటు బ్యాంక్ తమ వైపు తిప్పుకోవచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తుంది. పైగా వైసీపీలో ఉంటే నాయకులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే పరిస్థితి ఉండదు. అదే కాంగ్రెస్ లో చేరితే స్వాతంత్ర్యం ఎక్కువ. తెలంగాణలోని బీఆర్ఎస్ పరిస్థితే ఏపీలో వైసీపీకి పట్టేలా ఉంది. మరో ఏడాదిలో ఏపీలో లోకల్ బాడి ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ పెర్ఫార్మెన్స్ సరిగా లేకపోతే గ్రౌండ్ లెవెల్ ఓటు బ్యాంక్ మొత్తం కాంగ్రెస్ కు సిఫ్ట్ అయ్యే అవకాశం ఉంది.దీనికి తోడు.. పక్కనే ఉన్న తెలంగాణ, కర్నాటకలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండటం, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలం పుంజుకోవడం ఏపీలో కలిసి వస్తుందనే అభిప్రాయాన్ని సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల వరకూ గ్రౌండ్ లెవెల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తే.. ఆ తర్వాత వైసీపీ క్యాడర్ కాంగ్రెస్ లోకి వచ్చే ఛాన్సెస్ లేకపోలేదు. ఏపీలో కాంగ్రెస్ బలపడటాన్ని పరోక్షంగా చంద్రబాబు కూడా స్వాగతిస్తారు. కాంగ్రెస్ బలపడితే ప్రత్యర్థి బలహీనపడినట్టే.. అది టీడీపీకి లాభం చేస్తుంది. ఈ వ్యూహంలో భాగంగా చంద్రబాబు కాంగ్రెస్ బలపడటాన్నే కోరుకుంటారు. మొత్తానికి జగన్ కు ఇప్పుడు అన్ని సుడిగుండాలే కనిపిస్తున్నాయి.అయితే.. జగన్ ఈ విషయాన్ని గ్రహించే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. ఏపీలో ఫలితాలు వచ్చి 2 వారాలు అవుతున్నా.. ఇంతవరకూ ఈవీఎంల ట్యాపంరింగ్ పై స్పందించని జగన్ .. సడెన్‌గా ట్వీట్ చేశారు. బ్యాలెట్ బాక్సుల ద్వారానే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు వచ్చినపుడు ఈ ట్యాంపరింగ్ అంశం గుర్తు రాలేదేమో కానీ.. ఇప్పుడు 11 సీట్లు వచ్చినపుడు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే.. ఇదంతా ట్యాంపరింగ్ గురించి కాదని కొంతమంది అంటున్నారు. కాంగ్రెస్ కూడా ఇప్పుడు ఈవీఎంల అంశాన్ని తెరపైకి తెస్తుంది. కాంగ్రెస్‌కు లేవనెత్తిన అంశానికి మద్దతు పలికితే ఆ పార్టీ ఏపీలో ఆపరేషన్ ఆకర్ష్ ని నిలిపివేస్తుందని జగన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఏ రాజకీయ పార్టీ అయినా పార్టీని పెంచుకోవడానికే చూస్తారు. జగన్ అంశాల వారీగా తమకు మద్దతిచ్చాడని సొంతపార్టీ బలోపేతం కాకూడదని ఎవరూ అనుకోరు.

## కేసీఆర్ బాటలో జగన్

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ గురించి ఆసక్తికరమైన వార్త హంగామా చేస్తోంది. ఎన్ని కల ఫలితాల తర్వాత రెండు రోజులు మౌనంగా ఉన్నారు. వరుసగా వివిధ ప్రాంతాల నేతలతో మంతనాలు చేశారు. ఎక్కడ ఓడిపోయామన్న దానిపై నేతల నుంచి వివరాలు సేకరించారు.కొత్త ప్రభుత్వ వ్యవహారశౌలిని జాగ్రత్తగా గమనిస్తున్నారు మాజీ సీఎం జగన్. ఇప్పుడున్న పరిస్థితుల్లో అధికార పార్టీకి వీలైనంత దూరంగా ఉండాలని ఆలోచన చేస్తున్నారని సమాచారం. బుధవారం నుంచి మూడురోజుల పులివెందులకు వెళ్తున్నారు మాజీ సీఎం. కొద్దిరోజులపాటు రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మళ్లీ 22న తాడేపల్లికి రానున్నారు.పులివెందుల నుంచి రాగానే వైసీపీ నేతలందరితో సమావేశానికి ప్లాన్ చేశారు వైసీపీ అధినేత. ఈసారి నేతల నుంచి అవుట్‌పుట్ తీసుకోవాలన్నది అధినేత ఆలోచనగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీలో జరిగే ప్రమాణ కార్యక్రమానికి జగన్ రావడం కష్టమనే అభిప్రాయం ఆ పార్టీల నేతల నుంచి వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈనెల 21, 22 అసెంబ్లీ సమావేశం కానుంది. తొలిరోజు సభ్యుల ప్రమాణం, రెండోరోజు స్పీకర్ ఎంపిక జరగనుంది.ఎందుకంటే వైసీపీకి ఉన్నది కేవలం 11 మంది మాత్రమే. అసెంబ్లీలో అధికార పార్టీ నేతల సెటైర్లు, కామెంట్స్ చేస్తారని భావించి దూరంగా ఉండాలని అంటున్నారట. ఈ విషయంలో కేసీఆర్ అనుసరిస్తున్న మార్గంలో ఆయన నడవాలన్నది అసలు సారాంశం. ఈ లెక్కన జగన్ అసెంబ్లీకి రావడం అనుమానమేనని అంటున్నారు. వీలు చూసుకుని స్పీకర్ ఛాంబర్‌కి ప్రమాణ స్వీకారం చేస్తే సరిపోతుందని అంటున్నారు.గత ప్రభుత్వంలో చేసిన అవినీతి చిట్టాను చాలావరకు అధికార పార్టీ రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీకి వెళ్లడం కంటే దూరంగా ఉంటే బెటరని అంటున్నారు. దీనిపై పులివెందుల టూర్‌లో జగన్ ఓ నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. ఒకవేళ అధినేత రాకపోయినా, మిగతా ఎమ్మెల్యేలు హాజరై ప్రమాణ కార్యక్రమంలో పాల్గొంటారని అంటున్నారు.

## మీ సేవలో మరిన్ని సేవలు

**నెల్లూరు :** సీపీ సర్కారు వచ్చాక ఏపీలో మీసేవ పోర్టల్ లో చాలా రకాల సేవలు తగ్గాయన్న విమర్శ ఉంది. సచివాలయ వ్యవస్థతో మీసేవ కేంద్రాల్లో సేవలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీసేవ పోర్టల్ లో చాలా సేవలను చేర్చింది. నేషనల్ ఈ- గవర్నమెంట్ ప్లాన్ లో భాగంగా.. గుడ్ గవర్నెన్స్ ఇచ్చేందుకు ఈ పోర్టల్ ని డెవలప్ చేస్తోంది. ఏపీలో మీ సేవలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రజలు సేవలు పొందుతున్నారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో హోటల్లో కూడా చాలా మార్పులు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు.మీసేవ పోర్టల్ లో సంక్షేమ పథకాలతో పాటు పౌర సేవలు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దగ్గర్లోని మీసేవ కేంద్రాలకు వెళ్లి ఈ సేవలు పొందవచ్చు. కొద్దిపాటి రుసుం చెల్లించి ఆ సేవలను పొందవచ్చు. ప్రధానంగా ఆధార్ సేవలు, సిడిఎంఎ, వ్యవసాయ శాఖ సేవలు, ప్రజా పంపిణీ సేవలు, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్, ఇండస్ట్రీస్ కమిషన్, జిల్లా పాలన యంత్రాంగం సేవలు, పోలీస్ సేవలు, విద్యాశాఖ సేవలు, ఎన్నికల సేవలు, ఉద్యోగ సేవలు, హౌసింగ్, ఎండోమెంట్, ఆరోగ్య సేవలు, ఐటిసి, కార్మిక సేవలు, లీగల్ మెట్రాలజీ, మైన్స్, జియాలజీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్, మునిసిపల్ అడ్మిన్, ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్స్, ఎన్డీపీసీఎల్, రెవెన్యూ, గ్రామాభివృద్ధి, సోషల్ వెల్ఫేర్.. ఇలా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు పొందవచ్చు.మీసేవ ద్వారా సేవలు పొందాలంటే కొన్ని పత్రాలు అవసరం. ఆధార్ కార్డ్, అడ్రస్ ప్రూఫ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడి, బ్యాంక్ అకౌంట్ వివరాలు అవసరం. మీ సేవలో సేవలు పొందాలంటే ముందుగా అధికారిక పోర్టల్ లోకి వెళ్ళాలి. హోం పేజీలో మీరు మీ సేవ ఆన్లైన్ పోర్టల్ ఆప్షన్ ఎంచుకోవాలి. స్క్రీన్ పైన కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో న్యూ రిజిస్ట్రేషన్ ఆప్షన్ ఎంచుకోవాలి. మీ ముందు రిజిస్ట్రేషన్ ఫారం కనిపిస్తుంది. అందులో అడిగిన వివరాలు ఎంటర్ చేయాలి. తరువాత మీ మొబైల్ కి ఓటిపి వస్తుంది. ఓటిపి ఎంటర్ చేసి కన్ఫర్మ్ ఆప్షన్ క్లిక్ చేయాలి. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. మీకు కన్ఫర్మేషన్ కోసం మెయిల్ ఐడి కి ఈమెయిల్ వస్తుంది. అందులో ఉన్న కోడ్ ని క్లిక్ చేయాలి. దీంతో మీ అకౌంట్ యాక్టివ్ అవుతుంది. తరువాత లాగిన్ కావాలి. సైన్ ఇన్ ఆప్షన్ క్లిక్ చేయాలి. మీకు డాష్ బోర్డు కనిపిస్తుంది. అందులో యూజర్ నేమ్ పాస్వర్డ్ ఇవ్వాలి. ఆ తర్వాత మీరు రకరకాల సేవలను అక్కడ చూస్తారు. వాటి కోసం అప్లై చేసుకోవచ్చు. ఇలా అప్లై చేసుకున్న క్రమంలో కొన్ని పత్రాలను అడుగుతుంది. వాటిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. వివిధ పథకాలు, సేవల కోసం అప్లై చేసుకున్నాక.. వాటి పరిస్థితి ఎలా ఉందో స్టేటస్ కూడా చూసుకోవచ్చు.

## అట్టుడుకుతున్న బెజవాడ

**విజయవాడ :** ఎన్నికల్లో టిడిపి కూటమి విజయం సాధించింది. వైసీపీకి దారుణ పరాజయం ఎదురైంది. ఎన్నికల రోజు, తరువాత రాష్ట్రవ్యాప్తంగా హింస చెలరేగింది. అయితే కేంద్ర బలగాలు ప్రవేశించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. కానీ విజయవాడలో మాత్రం పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. వైసీపీలో వివాదాస్పద నాయకులుగా ముద్రపడిన కొడాలి నాని, వల్లభనేని వంశీలు చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ దుమారం రేపుతున్నాయి.

వారి వల్ల వైసీపీ శ్రేణులు మూల్యం చెల్లించుకుంటున్నాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఇద్దరు నేతలను టిడిపి టార్గెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.కానీ వారి అనుచరులు ఇప్పుడు టార్గెట్ అవుతున్నారు.ఏపీలో టీడీపీ కూటమి గెలిచిన తర్వాత చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేశారు. హింసాత్మక ఘటనలు వద్దని కూడా కోరారు. కానీ టిడిపి శ్రేణులు మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. దీంతో రాజకీయ అలజడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా విజయవాడలో అటువంటి గట్టనే ఒకటి వెలుగు చూసింది. విజయవాడ సింగ్ నగర్ ఏరియాలో ఒక్కప్పటి టిడిపి కార్పొరేటర్, ప్రస్తుత వైసిపి నాయకుడు నందీపు జగదీష్ కు సంబంధించి ఇంటిని ఆదివారం మున్సిపల్ అధికారులు కూల్ చేశారు.

యంత్రాలతో వ్యాపార సముదాయాన్ని నేలమట్టం చేశారు. దీంతో ఇక్కడ రాజకీయ వాతావరణం కాక రేపుతోంది. అయితే ఈ ఘటన వెనుక టిడిపి ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఉన్నాడని జగదీష్ ఆరోపిస్తున్నారు.గత పది సంవత్సరాలుగా బెజవాడ ప్రశాంతంగా ఉంది.

ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలో సైతం చెదురుమదురు ఘటనలే తప్పు.. ఎన్నడు హింస చెలరేగలేదు. కానీ ఇప్పుడు ఏకంగా ఓ మాజీ కార్పొరేటర్ ఇంటిని తొలగించడం రాజకీయ కక్షపూరిత చర్యగా స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా తన ఇంటిని కూల్చేయడంతో జగదీష్ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రకాష్ నగర్ లోని తన ఇంటి ముందే కూర్చుని శిరోమండలం చేయించుకుని నిరసన తెలిపారు.

ఆ సమయంలో కుటుంబ సభ్యులు కూడా పక్కనే ఉన్నారు. జగదీష్ తన భార్యను కూడా శిరోముండనం చేయించేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తమపై కక్ష కట్టారని.. ఈరోజు టిడిపి ది అని.. రేపు వైసిపిదని.. కానీ రాజకీయ కక్షపూరిత చర్యలకు దిగడం మంచిది కాదని జగదీష్ స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనతో బెజవాడలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముమ్మందు ఎటువంటి ఘటనలు జరుగుతాయోనన్న భయంలో నగరవాసులు ఉన్నారు.

# మౌన దీక్షలో గులాబీ బాస్

చతికిల పడిందని గుర్తించిన క్యాడర్ ఇక ఆ పార్టీలో ఉన్నా లాభం లేదని భావిస్తున్నారు. దీంతో కేసీఆర్ ఇప్పుడు నోరు తెరవడానికి కూడా భయపడుతున్నారని తెలుస్తోంది. ఈ మౌనం ఎన్నాళ్లు అన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కడం లేదు. మౌనం వీడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైతే పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని క్యాడర్ ఆందోళన చెందుతోంది.

# పుస్తకాలు కాలిపోవచ్చు కానీ జ్ఞానం కాదు

'భారతదేశం బలమైన మానవ విలువలపై నిలబడుతుంది. చరిత్రను పునరుద్ధరించడం ద్వారా మెరుగైన భవిష్యత్తుకు పునాది వేయడం ఎలాగో మనకు తెలుసు. నలంద అంటే ఓ గుర్తింపు, గౌరవం, విలువ, ఓ అమోఘ కథ ఈ వర్సిటీ అనంత సత్యానికి నిదర్శనం' అని మోదీ పేర్కొన్నారు.

### నూతన క్యాంపస్ ప్రారంభం

బుధవారం ఉదయం నలంద వర్సిటీకి చేరుకున్న ప్రధాని మోదీ ముందుగా పాత వారసత్వాన్ని పరిశీలించారు. అనంతరం కొత్త క్యాంపస్‌కు చేరుకుని అక్కడ బోధి వృక్షాన్ని నాటిన అనంతరం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాత్ అర్లేకర్, సీఎం నితీష్ కుమార్, నలంద వర్సిటీ వీసీ అరవింద్ పనగారియా హాజరయ్యారు. అలాగే, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, బ్రూనై, భూటాన్, దారుస్సలాం, కంబోడియా, చైనా, ఇండోనేషియా, లావోస్, మారిషస్, మయన్మార్, సింగపూర్, న్యూజిలాండ్, పోర్చుగల్, శ్రీలంక, వియత్నాం ఇలా మొత్తం 17 దేశాల నుంచి విదేశీ రాయబారులు సైతం పాల్గొన్నారు.

### ఇదీ చరిత్ర

పురాతన నలంద విశ్వ విద్యాలయాన్ని ఐదో శతాబ్దంలో స్థాపించారు. అప్పట్లో ఈ వర్సిటీలో ప్రపంచ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకునేవారు. ఈ వర్సిటీ 800 ఏళ్ల పాటు సేవలందించినట్లు నిపుణులు తెలిపారు. అయితే, 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ వర్సిటీని కూల్చేశారు. పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను కాల్చేశారు. 2016లో ఈ ప్రాంతాన్ని వారసత్వ సంపదగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ తర్వాత 2017లో వర్సిటీ నిర్మాణ పనులు ప్రారంభించారు. కొత్త క్యాంపస్‌ను నలంద విశ్వవిద్యాలయ చట్టం, 2010 ద్వారా స్థాపించారు.

### ఇవీ ప్రత్యేకతలు

నలంద వర్సిటీలో 40 తరగతి గదులతో పాటు 2 అకడమిక్ బ్లాకులు ఉన్నాయి. మొత్తం 1900 మంది విద్యార్థులకు సీటింగ్ ఏర్పాటు చేయగా.. 300 సీట్లున్న రెండు ఆడిటోరియంలు ఉన్నాయి. అలాగే, అంతర్జాతీయ కేంద్రం, యాంపీ థియేటర్ కూడా నిర్మించారు. ఇందులో 2 వేల మంది సీటింగ్ సామర్థ్యం ఉంది. వాటితో పాటు విద్యార్థులకు ఫ్యాకల్టీ క్లబ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పాటు ఇతర సౌకర్యాలు సైతం ఉన్నాయి. ఈ వర్సిటీని 'నెట్ జీరో' క్యాంపస్ అంటారు. పర్యావరణ అనుకూల కార్యకలాపాలు, విద్య ఇక్కడ ఉంటుంది. క్యాంపస్‌లో నీటిని రీసైకిల్ చేయడానికి ఓ ప్లాంట్, 100 ఎకరాల నీటి వనరులతో పాటు పర్యావరణ అనుకూలమైన సకల సౌకర్యాలు ఉన్నాయి. అందుకే ఈ వర్సిటీ అంత ప్రసిద్ధి చెందింది.

# ఎంపీ పదవి కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్ష

కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రిగా కరీంనగర్ గడ్డ మీద అడుగు పెట్టిన వెంటనే.. నేలను తాకి, సాష్టాంగ నమస్కారం చేసి భావోద్వేగానికి గురయ్యారు బండి సంజయ్ కుమార్. తాను ఏ స్థాయికి ఎదిగినా, అది కరీంనగర్ ప్రజల పెట్టిన భిక్షేనని ఆయన అన్నారు. కేంద్ర మంత్రిగా కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని బండి సంజయ్ చెప్పారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని, అన్ని పార్టీల నేతలను కలుపుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. 'సామాన్య కార్యకర్త నుంచి జాతీయ స్థాయికి ఎదిగానంటే దానికి కారణం బీజేపీ పార్టీ, కార్యకర్తల కష్టార్జితమే' అని బండి సంజయ్ అన్నారు.కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జి కిషన్ రెడ్డి నేడు ఉదయం తొలిసారిగా హైదరాబాద్‌కు వస్తున్నారని చెప్పిన బండి సంజయ్ ఆయనకు ఘనంగా స్వాగతం పలుకాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'తెలంగాణకు సెల్యూట్' పేరుతో మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతామని ఆయన తెలిపారు. కరీంనగర్ లోక్ సభ నియోజరవర్గ పరిధిలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ప్రజాప్రతినిధులు అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని బండి సంజయ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుంచి వరుసగా రెండోసారి ఎంపీగా ఎన్నికయ్యారు బండి సంజయ్. ఈ నెల 8న ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్‌పై స్థానికులు తమ అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు.

# 21న తెలంగాణ కేబినెట్ భేటీ

చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కాగా, రైతుబంధు పథకం కింద తెలంగాణలో 66 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో రూ. 2 లక్షల లోపు రుణాలు పొందినవారు దాదాపు ఇంతమందే ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, రైతుబంధు లబ్ధిదారుల్లో దాదాపు 6 లక్షల మందికి పట్టాదారు పాస్‌బుక్‌లు లేవు. వాటిని ప్రామాణికంగా తీసుకుంటే లబ్ధిదారుల సంఖ్య 60 లక్షలకు తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ఇది ఇలావుంటే, కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి రైతుబంధు వస్తోంది. వారందరికీ రేషన్ కార్డుల్లేవు. కుటుంబ పెద్దకు మాత్రమే ఉంది. రేషన్ కార్డు నిబంధన పెడితే కుటుంబంలో రైతుకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని, దీంతో మరో 18 లక్షల మంది తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను చెల్లింపుదారులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మినహాయిస్తే మరో రెండు లక్షల మంది తగ్గుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకుంటే రుణమాఫీ పథకానికి అర్హులయ్యేవారు 40 లక్షల మంది వరకే ఉంటారని అంటున్నారు.

# అమరావతిపై చంద్రబాబు ఫోకస్

మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఉంటుందని ఇప్పటికే ప్రకటించారు. రాజధాని అభివృద్ధికి తొలిదశలో రూ.48 వేల కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి దాదాపు రూ.9 కోట్లు చెల్లింపులు కూడా గతంలో చేశారు. అమరావతిని ప్రపంచంలోనే తొలి ఐదు అత్యుత్తమ రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉత్తమమైన డిజైన్‌ను రూపొందించామని ప్రభుత్వం ప్రకటించింది.

### కీలక భవనాల నిర్మాణాలు చివరి దశలో

రాజధానిలో మెజార్టీ ప్రాంతం కవరయ్యేలా మౌలిక వసతుల కల్పనతో పాటు మంత్రులు, కార్యదర్శులు, అధికారులు, ఉద్యోగుల నివాసాలకు సంబంధించి భవనాల నిర్మాణానికి తొలిదశలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. మంత్రుల కార్యదర్శులు, అధికారులు, ఉద్యోగుల నివాసాలకు సంబంధించి భవనాల నిర్మాణం కూడా 90 శాతం పూర్తయ్యాయి. తొలిదశ పనులతో సిటీ నిర్మాణ పనులు పూర్తవుతాయి. రెండో దశలో మెట్రో రైలు నిర్మాణ పనులు చేపడతారు.

### చంద్రబాబు పరిశీలన తర్వాత కీలక నిర్ణయం

రాజధాని నిర్మాణంతో పాటు ఆలిండియా సర్వీస్ అధికారుల నివాసాలు, సచివాలయం, గ్రూప్ 1, గ్రూప్ 2 అధికారుల నివాసాలు, హైకోర్టు, ఎమ్మెల్యే క్వార్టర్స్, జడ్జిల నివాసాలు ఇలా అడ్మినిస్ట్రేటివ్ సిటీలో దాదాపు ఐదారు కిలోమీటర్ల పొడవున భారీ నిర్మాణాలను చేపట్టారు.

2019లో ప్రభుత్వం మారిపోయే సమయానికి వీటిలో చాలా వరకు పూర్తయ్యాయి. అధికారుల క్వార్టర్లు చివరి దశకు చేరాయి. ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్లు బస చేయడానికి వీలుగా రూపొందాయి. వీటన్నింటినీ చంద్రబాబు పరిశీలించి వీలైనంత త్వరగా పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకోనున్నారు. పాత కంపెనీలతో మళ్లీ పనులు ప్రారంభిస్తారా లేకపోతే కొత్త టెండర్లు పిలుస్తారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# ఎండకు పిట్టల్లా రాలిపోతున్న జనం

ఆరుగురు రోగులు చేరినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇక నోయిడాలో తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా గత 24 గంటల్లో వివిధ ప్రాంతాల్లో ఏడుగురు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. అమిటీ యూనివర్సిటీ గేట్ నంబర్ 5 వద్ద ఓ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నోయిడా పోలీసులు తెలిపారు. ఇక నోయిడా సెక్టార్ 1 లో 60 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా ఆ మృతదేహాన్ని కూడా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

భాస్కర్, ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్న, ఆర్థిక వ్యయ విభాగం కార్యదర్శిగా జానకి, పశు సంవర్థక శాఖ కార్యదర్శిగా ఎంఎం నాయక్, గనుల శాఖ డైరెక్టర్, కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, ఏపీఎండీసీ ఎండీగా ప్రవీణ్ కుమార్ (అదనపు బాధ్యతలు), ఆర్థిక శాఖ కార్యదర్శిగా వినయ్ చందులను నియమించారు.

## తెలంగాణలో శాంతిభద్రతలు

# క్షీణించాయి, వరుసగా ఘోరాలు

కారకుడైన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఆన్ డ్యూటీ'

సత్కరించి విషెష్ చెప్పారు.

### హామీల అమలుకు తొలి అడుగు

కాగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలి సంతకం ఉద్యానవన పనులను ఉపాధి హామీ పథకానికి అనుసంధానించి నిధుల మంజూరుపై చేయడంతో ఎన్నికల హామీల అమలు దిశగా తొలి అడుగు పడిందంటూ జనసేన శతఘ్ని ట్వీట్ చేసింది. కాగా, ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా వ్యవసాయంలో ఉన్న వారంతా లబ్ధి పొందేలా వ్యవసాయాన్ని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువస్తామని జనసేన హామీ ఇచ్చింది. దాని ప్రకారమే జనసేనాని పవన్ కల్యాణ్ ఆ ఫైలుపై తొలి సంతకం చేశారు. అలాగే, రెండో సంతకం గిరిజన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై చేశారు. దీంతో గ్రామ స్వరాజ్య సాధనకు జనసేనాని తొలి అడుగు వేశారని జనసేన శతఘ్ని ట్వీట్ చేసింది. వైసీపీ హయాంలో నిర్వీర్యం అయిన పంచాయతీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చర్యలు చేపట్టారని ట్వీట్‌లో పేర్కొంది. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ ఆ హోదాలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. తనకు కేటాయించిన శాఖలు జనసేన సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్నాయని ఎన్నికల ముందు తన పర్యటనల్లో గిరిజనుల సమస్యలు చూశానని సరైన తాగునీరు, రహదారులు లేక వారు పడ్డ ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. అలాగే, అటవీ సంపద నాశనం కాకుండా కాపాడతానని, ఎర్రచందనం అక్రమ రవాణా అరికడతామని అన్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ బాధ్యతల స్వీకరణతో జనసైనికులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పలు హాస్టల్స్‌లో టాస్క్ ఫోర్స్ దాడులు

## - కుళ్లిపోయిన ఆహార పదార్థాల స్వాధీనం

**హైదరాబాద్** హైదరాబాద్ లో వర్కింగ్ మెన్, ఉమెన్స్ హాస్టల్స్ లో టాస్కోర్స్ దాడులు నిర్వహించింది. హాస్టళ్లలోని కిచెన్స్లో దారుణ పరిస్థితులను గుర్తించారు. కాలం చెల్లిన ఆహార వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. పాడైపోయిన వస్తువులతో ఆహారాన్ని తయారుచేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్లో బల్లులు, బొద్దింకలు తిరుగుతున్నట్లు గుర్తించారు. మాదాపూర్, ఎస్సార్ నగర్, కూకట్పల్లి హాస్టళ్లలో సోదాలు చేసారు. హాస్టళ్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు.

# ప్రోటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**విజయవాడ** టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరికి మంత్రి పయ్యావుల కేశవ్ ఫోన్ చేసారు. ప్రొటెం స్పీకర్గా వ్యవహరించాలని పయ్యావుల కోరారు. అందుకు బుచ్చయ్య చౌదరి అంగీకరించారు. బుచ్చయ్య ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

# వెంకటేశ్వరమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు

**సి.బెళగల్** సి.బెళగల్ మండలం లోని గుండ్రేవుల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి వెంకటేశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కోడుమూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ , వెంకటేశ్వరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు. వీరితోపాటు సి.బెళగల్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, టీజీ వెంకటేష్, వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు.

# రసాభాసాగా బడిబాట కార్యక్రమం

**మెదక్** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం రసాభాసా గా మారింది. బడి బాట కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ నర్సాపూర్. ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు. ప్రోటోకాల్ విషయం లో కాంగ్రెస్ నాయకులు, సునీతాలక్ష్మారెడ్డి అనుచరుల మధ్య తోపులాట జరిగింది.

# కూకట్ పల్లిలో రాహుల్ జన్మదిన వేడుకలు

**రంగారెడ్డి** చదువు వ్యక్తిని, సమాజాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లగలదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. సమాజాన్ని సమూలంగా మార్చ గలిగే శక్తి విద్యకే ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బుధవారం కేపీహెచ్బీ కాలనీ మండల ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బండి రమేష్ చేతుల మీదుగా నోటుపుస్తకాల పంపిణీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి చిన్నారులకు పంచారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్య వైద్యం ఉచితంగా అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మించే అవకాశం ఉందన్నారు ప్రాథమిక పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అధిక నిధులు తెస్తానన్నారు దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన కుటుంబంగా ఆయన గాంధీ కుటుంబాన్ని వర్ణించారు భావి భారత నాయకుడు రాహుల్ గాంధీ నిండు నూరేళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు అనంతరం కాంగ్రెస్ నాయకుడు బచ్చు రాజా కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద ఏర్పాటుచేసిన కేక్ ను బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

# సీఎం బాబుకు సిపిఐ రామకృష్ణ లేఖ

**విజయవాడ** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ లేఖ రాసారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెదప మీరు పోలవరం సందర్శించి, ప్రాజెక్టు లోపాలపై మాట్లాడటం అభినందనీయం. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం పరిపూర్తికి కేంద్రానిదే బాధ్యత. ప్రాజెక్టు నిర్మాణ కాలంలోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాస ప్యాకేజీకి రూ.33 వేలకోట్ల నిధుల విడుదలకై కేంద్రంపై ఒత్తిడి పెంచండని సూచించారు.

# నేడు ప్రపంచ శరణార్థుల దినోత్సవం

ప్రపంచ శరణార్థుల దినోత్సవం ప్రతి ఏట జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రపంచంలోని శరణార్థుల గురించి అవగాహన కలిపించడంకోసం ఈ దినోత్సవంను జరుపుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శరణార్థుల అంశం ప్రధాన సమస్యగా మారడంతో శరణార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1950, డిసెంబర్ 14న ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో అనేక దేశాల్లో నిరంతరం జరుగుతున్న యుద్ధాలు, అంతర్గత పోరాటాల ఫలితంగా అనేకమంది ప్రజలు నిర్వాసితులై శరణార్థులుగా మారుతూనే ఉన్నారు. ఈ పరిణామాల కారణంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2000, డిసెంబరు 4న సమావేశమై ప్రతి సంవత్సరం జూన్ 20న "అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం" జరపాలన్న 55/76 తీర్మానాన్ని ఆమోదించింది. 2001లో తొలిసారి జరిగిన అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవాన్ని 1951లో జరిగిన శరణార్థుల సదస్సు 50వ వార్షికోత్సవంగా గుర్తించారు. శరణార్థులందరినీ గౌరవించడం, వారి గురించి అవగాహన పెంచడం, వారికి మద్దతు తెలపడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఇతర అంతర్జాతీయ దినోత్సవాల మాదిరిగా ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే రోజు కాదని, శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు, వీటన్నిటిని గురించి ప్రపంచ మానవ సమాజానికి తెలియజేసి అవగాహన కల్పించేందుకు ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ ('యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ - యుఎన్‌హెచ్‌సిఆర్) పిలుపుమేరకు ప్రతి సంవత్సరం జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక పౌర సంఘాలు ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. యుద్ధం, హింస కారణంగా వారివారి స్వస్థలం నుండి పారిపోయి వచ్చిన వారిని ఆదరించి వారికి బతుకుదెరువు చూపెట్టాలని ప్రజలకు తెలుపుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ మృతి

**శ్రీకాకుళం** టెక్కలి మండలం అక్కవరం గ్రామ సమీప జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విశ్రాంతి స్థలంలో ఆగి ఉన్న లారీను వెనుక నుంచి మరోలారి అతి వేగంగా ఢీకొంది. ఈప్రమాదంలో లారీ క్యాబిన్లో ఇరుక్కొని డ్రైవర్, క్లీనర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.

# గంటలో ఒక హత్య, రెండుహత్యాయత్నాలు

**హైదరాబాద్** హైదరాబాద్ పాత బస్తి షా అలీ బండా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గంటలోనే ఒక హత్య, రెండు హత్యాయత్నాలు నమోదయ్యాయి. షా అలీ బండా పోలీస్ స్టేషన్ పరిధిలోనిబస్తీలో రఫీక్ బిన్ షిమ్లాన్ అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. అదే సమయంలో మరణించిన రఫీక్ బిన్ షిమ్లాన్కు ఖలీద్ స్నేహితుడు. ఒకరు కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అంతకు కొన్ని నిమిషాల క్రితం షా అలీ బండా పోలీస్ స్టేషన్ పరిధిలోని చందూలాల్ బారాదరి వద్ద గుర్తు తెలియని వ్యక్తిపై ఫక్రుద్దీన్ అనే వ్యక్తి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న షా అలీ బండా, కాలాపత్తర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించగా, గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా క్యాజువాలిటీకి తరలించారు.

# దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**జమ్మికుంట** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా లో మంగళవారం రోజున ఉర్సు ఉత్సవాలు భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గంధాలను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాదులకు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బిజిగిరి షరీఫ్ దర్గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని ఇక్కడికి భక్తులు కులాలకు, మతాలకు, అతీతంగా ఇక్కడికి వచ్చి ముక్కులు చెల్లించు కుంటారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం , విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ వారు సహకల సౌకర్యాలు కల్పిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వుండాలని నియోజక వర్గంలోని ప్రజలంతా పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. వొడితల ప్రణవ్ వెంట దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్ల య్య,కొల్లూరు కిరణ్, సుంకరి రమేష్, సజ్జు, మొలుగురి సదయ్య, సతీష్ రెడ్డి, పుల్లూరి సదా నందం,సంపత్,రాహుల్, నాగభూషణం,కొమరయ్య, రాజకుమార్, రాచపల్లి రమేష్, వెంకటరెడ్డి, రాందాస్, రాములు, మల్లేష్ ,తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మాహెచ్చార్డీలోనే సీఎం క్యాంప్ ఆఫీసు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం ప్రభుత్వం కొత్త క్యాంపు కార్యాలయాన్ని సిద్ధం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 6 నెలలవుతున్నా, నేటి వరకు ఆయనకంటూ ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయం లేదు. ప్రభుత్వ సమీక్షలు వగైరాలను ఇప్పటివరకు ఇంటినుంచి లేదా సచివాలయం నుంచే నిర్వహిస్తూ వచ్చారు. గత ప్రభుత్వ హయంలో సీఎం అధికార నివాసాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ భవనాన్ని ప్రజాభవన్‌గా పేరు మార్చి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా మార్చగా, మరో భాగంలో మంగళ, శుక్రవారాల్లో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి వాడుతున్నారు. ప్రస్తుతం ఎన్నికల హడావుడి ముగియటంతో సీఎం పాలన మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టటంతో బాటు రోజూ సీఎంను కలిసేందుకు వందలాది సందర్శకులు రావటంతో ముఖ్యమంత్రి కోసం పూర్తి స్థాయి క్యాంపు కార్యాలయం అవసరం ఏర్పడింది.దీనికోసం తొలుత నూతన కార్యాలయం నిర్మిస్తే ఎలా ఉంటుందనే కోణంలో అధికారులు అలోచించగా, దానికి ముఖ్యమంత్రి నో చెప్పినట్లు సమాచారం. తన కార్యాలయం కోసం అనవసరంగా ప్రజాధనం వెచ్చించటానికి బదులు.. ఉన్న భవనాల్లోనే ఏదో ఒకదానిని వాడుకుంటే సరిపోతుందని ఆయన సూచించారు. దీంతో అధికారులు పైగా ప్యాలెస్, పోలీస్ టవర్స్ కార్యాలయంతో బాటు పలు ప్రభుత్వ ఆఫీసులను అధికారులు పరిశీలించారు. వాటిలో భద్రత, సౌకర్యాల పరంగా కొత్త నిర్మాణాల అవసరమయ్యేలా ఉండటంతో, అంతిమంగా, జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం(ఎంసీఆర్ హెచ్ఆర్‌డీసీ) అయితే బాగుంటుందనే అంచనాకు వచ్చారు. సుమారు 45 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాంగణంలో ఒకేసారి దాదాపు 150 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన నాలుగు హాళ్లు, 375 ఏసీ రూములు, పరిపాలక మండలి సమావేశం నిర్వహణకు వీలుగా బోర్డ్ రూమ్, 250 మంది కూర్చునే ఆడిటోరియం, అతిథులకు ఆశ్రయం ఇవ్వడానికి మంజీర, కృష్ణ, గోదావరి, తుంగభద్ర పేర్లతో వేర్వేరు బ్లాకులు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తే రోజువారీ జరిగే కార్యకలాపాలకు భద్రతా పరమైన ఇబ్బందులు కూడా ఉండవనే అంచనాకు వచ్చారు ఎంసీఆర్ హెచ్ఆర్‌డీసీ ప్రాంగణంలోని గుట్ట మీద ఉన్న బ్లాక్‌లోకి సీఎం క్యాంపు కార్యాలయాన్ని మార్చితే, తక్కువ ఖర్చుతోనే దీనిని క్యాంపు కార్యాలయంగా వాడుకోవచ్చని భావించి, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి సమీపంలో రేవంత్‌రెడ్డి నివాసం ఉంది. ఇప్పుడు అక్కడి నుంచే సచివాలయం, ప్రజాభవన్‌కు వెళ్తున్నారు. ప్రస్తుతం సీఎం నివాసానికి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి దూరం కూడా తక్కువ కావటం వల్ల రాకపోకలకు సులభంగా ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులూ ఉండవని, అలాగే, నగరం మధ్యలో ముఖ్యమంత్రి కార్యాలయం అందుబాటులోకి తీసుకు రావటం వల్ల సామాన్యులకూ అది వెసులుబాటుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక, ఇక్కడున్న మానవ వనరుల అభివృద్ధి సంస్థను ప్రజాభవన్‌లోని మరో భవనంలోకి తరలించనున్నారని తెలుస్తోంది.

# మళ్లీ ప్రజాక్షేత్రంలోకి గులాబీ బాస్

**హైదరాబాద్ :** ఆర్ఎస్‌ను ట్రాక్‌లో పెట్టడంపై ఆ పార్టీ అధినేత కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క స్థానంలో కూడా గెలవలేక ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ చతికిలపడింది. ఈ ఓటమి తర్వాత పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయబోతున్నారు కేసీఆర్. దీనికి సంబంధించిన కసరత్తును ఆయన ఇప్పటికే మొదలుపెట్టినట్లు ఆ పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.మరోసారి ఉద్యమ పార్టీ లక్షణాలను పార్టీకి తీసుకొచ్చే దిశగా కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో పార్టీ గ్రామస్థాయిలో కూడా బలంగా ఉండేది. ప్రత్యేకంగా గ్రామస్థాయిలో పార్టీకి నాయకులంటూ లేకపోయినా ప్రజలే కార్యకర్తలుగా పని చేశారు. పార్టీ అనుబంధ సంఘాలు కూడా బలంగా పనిచేశాయి. ఉద్యమ సమయంలో ప్రతి రంగానికి ఒక అనుబంధ సంఘాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. ఆటో యూనియన్ నుంచి సింగరేణి వరకు ప్రతి రంగానికి అనుబంధ సంఘం ఉంది. కానీ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీతో సహా అనేక అనుబంధ సంఘాలు బలహీనపడ్డాయి. పార్టీకి అనుబంధంగా పనిచేసే టీచర్స్ యూనియన్ కూడా ఉనికి కోల్పోయింది. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో చురుగ్గా పనిచేసిన పార్టీ విద్యార్థి అనుబంధ సంఘం టిఆర్ఎస్వి గత పదేళ్లుగా ఎక్కడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టలేదు. యూత్ విభాగానికి అసలు నాయకత్వమే లేకుండా పోయింది.ఇక పార్టీ విషయానికొస్తే పొలిటికల్ బ్యూరో గత పదేళ్లుగా క్రియాశీలకంగా పనిచేయలేదు. పార్టీకి జిల్లా అధ్యక్షులున్నా పూర్తిస్థాయి జిల్లా కమిటీలు లేవు. ఇక రాష్ట్ర కమిటీలో అన్ని బాధ్యతల్ని భర్తీ చేయలేదు. జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలను నియమించడం వల్ల అక్కడ కూడా అనేక సమస్యలు తలెత్తాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఎదురుదెబ్బ తగలడంతో.. కేసీఆర్ నష్టనివారణ చర్యలకు పూనుకుంటున్నారు. పార్టీని ట్రాక్‌లో పెట్టడంపై ఫుల్ ఫోకస్ చేసిన ఆయన.. ఈ దిశగా పార్టీలో ప్రక్షాళన చేపట్టడంపై దృష్టిసారించారు.గత కొద్ది రోజులుగా ఫామ్ హౌస్‌లోనే ఉన్న గులాబీ బాస్.. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారటబీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నందున.. ఇక ప్రజా సమస్యలపై పోరాడేందుకు పార్టీని సమాయత్తం చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ప్రజా పోరాటాలను విజయవంతం చేయడంలో అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరముందని భావిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను పక్కనపెట్టి యువతకు జిల్లా అధ్యక్షులుగా అవకాశాలు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కమిటీల నియామకం కోసం ఒక అడహక్ కమిటీ వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పొలిట్ బ్యూరో సహా రాష్ట్ర కమిటీని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని భావిస్తున్నారు. మండలాల వారిగా.. గ్రామాల వారిగా జెండా పండుగ నిర్వహించి కొత్త కమిటీలు పని చేయనున్నాయి.కేసీఆర్ కూడా ఏదో ఒక కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు.. రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేపట్టాలని భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. జిల్లా కమిటీలు, అనుబంద సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ పార్టీ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీకి పూర్వ వైభవం సాధించాలని కేసీఆర్ ఉవ్విళ్లూరుతున్నారు.

# కల్కి విడుదలకు ముందే సర్‌ప్రైజ్‌లు

## అలనాటి నటి శోభన లుక్ విడుదల




'కల్కి' విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ఒక్కో సర్‌ప్రైజ్‌ను రివీల్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాజాగా ఇందులో అలనాటి నటి శోభన ఉన్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో ఇప్పటికే వివిధ భాషలకు చెందిన పలువురు అగ్ర నటీనటులు భాగమయ్యారు. ఇప్పుడు అలనాటి నటి శోభన కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారంటూ ఆమె లుక్‌ను విడుదల చేశారు. 'ఆమె పూర్వీకులు కూడా ఆమెలానే వేచి ఉన్నారు' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కల్కి'లోని అతిథి పాత్రల గురించి చెప్పాలని నాగ్ అశ్విన్‌ను అడగ్గా 'వేచి ఉండండి' అని ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఇప్పుడు విడుదలకు మరో 8 రోజులే ఉండడంతో ప్రమోషన్‌లో భాగంగా ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన శోభన తెలుగులో చివరిసారి 2006లో వచ్చిన 'గేమ్'లో కనిపించారు. మళ్లీ 18 ఏళ్ల తర్వాత 'కల్కి 2898 ఏడీ' తో టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇవ్వనుండడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు.

త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా నటించారు. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. దిశా పటానీ రోక్సీ పాత్రతో అలరించనున్నారు.

# కల్కి కథ రాయడానికి ఐదేళ్లు పట్టింది

## - దర్శకుడు నాగ్ అశ్విన్ వీడియో సందేశం



'భారతీయులకే కాదు... ప్రపంచంలోని అందరికీ సంబంధించిన కథలా 'కల్కి 2898 ఎ.డి' ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు. మన పురాణాలతో ముడిపడిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రాన్ని చూసి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రమే 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ కథా నేపథ్యాన్ని ఓ ప్రత్యేకమైన వీడియో ద్వారా పరిచయం చేశారు నాగ్ అశ్విన్. 'చిన్నప్పటి నుంచీ పౌరాణిక చిత్రాలంటే ఎంతో ఇష్టం. 'పాతాళ భైరవి', 'భైరవద్వీపం', 'ఆదిత్య 369'... ఇలా ప్రతి సినిమా విభిన్నమైనదే. హాలీవుడ్ నుంచి వచ్చిన 'స్టార్ వార్స్' చూసినప్పుడు కూడా 'చాలా బాగున్నాయి కానీ, ఇవి మన కథలు కావా? ఎప్పుడూ పాశ్చాత్య దేశాల నేపథ్యంలోనే జరగాలా?' అనిపించేది. మన పురాణాల్లో చదివిన గొప్ప యుద్ధం అంటే మహాభారతం. పెద్ద సంఖ్యలో గొప్ప పాత్రలు ఉంటాయి. కృష్ణావతారంతో అది ముగుస్తుంది. అక్కడి నుంచి కలియుగంలోకి ప్రవేశించినప్పుడు ఈ కథ ఇంకెలా వెళు తుందనే సృజనాత్మక ఊహతో ఈ కథ రాశా. కృష్ణుడి అవతారం తర్వాత దశావతారం కల్కి కలియుగంలో ఎలా జరగబోతోంది, ఎలా జరగొచ్చు అనేది ఇందులో చూపించాం. మనం చదివిన పురాణాలన్నింటికీ ఇదొక అంతిమ ఘట్టంలా ఉంటుంది. కలి అనే పాత్ర ప్రతి యుగంలోనూ ఉంటుంది. ఒక యుగంలో రావణుడిలా, మరో యుగంలో దుర్యోధనుడిలా.. ఇలా ఒకొక్క చోట ఒక్కో రూపం తీసుకుంటే, కలియుగానికి వచ్చేసరికి అది చివరి రూపం అనుకుంటే, అతనితో పోరాటం ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాస్తూ వచ్చేసరికి ఐదేళ్లు పట్టింది' అంటూ ఆ వీడియోలో చెప్పుకొచ్చారు నాగ్ అశ్విన్.



## బుచ్చిబాబు దర్శకత్వంలో

# రామ్‌చరణ్

## స్టోరీ బాగుందని కితాబిచ్చిన విజయ్ సేతుపతి



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సి16'గా ఇది ప్రచారంలో ఉంది. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించి చాలా రోజులైంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రంపై దర్శకుడు తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చారు. హీరో విజయ్ సేతుపతి నటించిన 'మహారాజ' హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు ఆ చిత్రబృందాన్ని ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'ఆర్‌సి16' గురించి విజయ్ మాట్లాడుతూ సినిమా స్టోరీ ఎంతో బాగుందని బుచ్చిబాబును ప్రశంసించారు. 'నాకు ఈ స్టోరీ మొత్తం తెలుసు. విడుదలకు ముందే చెబుతున్నాను ఇది సూపర్ హిట్ అవుతుంది. కథను అద్భుతంగా రాశారు' అని అన్నారు. అలాగే దీని షూటింగ్ ఆగస్టులో ప్రారంభించనున్నట్లు బుచ్చిబాబు తెలిపారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ ప్రారంభించే రోజు దీని గురించి ప్రకటన చేస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా.. గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు సమాచారం. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' పూర్తైన తర్వాత రామ్‌చరణ్ ఈ సినిమాను మొదలుపెట్టనున్నారు.

# వరుణ్ సందేశ్‌కు సరిపోయే కథ నింద

## దర్శకు, నిర్మాత రాజేశ్ జగన్నాథం

వరుణ్ సందేశ్ హీరోగా రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'నింద'. రాజేష్ జగన్నాథం నిర్మిస్తూ, దర్వకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం 21న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. మైత్రీ మూవీస్ సంస్థ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథం ఈ చిత్ర విశేషాలను మీడియాకు తెలియజేశారు. మాది నర్సాపురం. చదువుల కోసం నెల్లూరు, చెన్నై, యూఎస్ అంటూ తిరిగాను. యూఎస్‌లోనే ఉద్యోగం చేస్తూ ఉండిపోయాను. ఫిల్మ్ మేకింగ్ మీద ఇంట్రెస్ట్ ఉండేది. యూఎస్‌లో ఫిల్మ్ మేకింగ్‌లో కోర్సులు కూడా చేశాను. చిన్న చిన్నగా అక్కడే షార్ట్ ఫిల్మ్స్ చేశాను. ఓ షార్ట్ ఫిల్మ్‌కి అవార్డు కూడా వచ్చింది.వరుణ్ సందేశ్‌కి ఈ పాత్ర బాగా సెట్ అవుతుందని నమ్మాను. ఆయనకు ఇది మంచి కమ్ బ్యాక్‌లా ఉంటుందని భావించాను. అందుకే ఆయనకు కథ చెప్పాను. వరుణ్ సందేశ్‌కి కథ బాగా నచ్చింది.. ఆ తర్వాత అంతా ముందుకు తీసుకెళ్లాం.కాండ్రకోట మిస్టరీ అని 'నింద' పోస్టర్ వదిలినప్పుడు అందరూ ఘోస్ట్ మీద సినిమా అని రాశారు. సర్లే ఏదో ఒకటి రాశారు.. ప్రమోషన్ కల్పిస్తున్నారని అనుకున్నాను. టీజర్ రావడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చింది. ఈ చిత్రంలో రియల్ ఇన్సిడెంట్స్‌ను బేస్ చేసుకుని కొన్ని సీన్లు రాసుకున్నాను. కల్పితం కూడా కొంత మేర ఉంటుంది.

# కాశ్మీర్‌లో మిస్టర్ బచ్చన్



దర్శకుడు హరీష్ శంకర్ తన మిత్రుడు రవితేజ కాంబినేషన్ లో 'మిస్టర్ బచ్చన్' సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు చివరి దశకు చేరుకున్నట్టుగా కనపడుతోంది. కేవలం పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి వున్న ఈ సినిమా, ఆ పాటల కోసం సినిమా యూనిట్ కాశ్మీర్ చేరుకున్నారు. అక్కడ అందమైన ప్రదేశాలలో హరీష్ శంకర్ పాటల చిత్రీకరణ చేయనున్నారు. తన సామాజిక మాధ్యమం అయిన 'ఎక్స్' లో హరీష్ శంకర్ ఈ చిత్రంపై కొన్ని పోస్టులు పెట్టారు. అందులో కాశ్మీర్ లో ఉన్నట్టు చూపించిన కొన్ని ప్రదేశాల బోర్డులను 'ఎక్స్' లో పోస్టు చేస్తూ చాలా ఉత్సాహంగా వున్నట్టుగా చెప్పారు. అలాగే తాను చిత్రీకరణ చెయ్యబోయే పాటలోని కొన్ని చరణాలను కూడా హరీష్ శంకర్ పోస్టు చేశారు. సాహితి గారు రాసిన ఈ పాటని చిత్రీకరణ చెయ్యడానికి ఎంతో ఉత్తేజంగా వుంది అని చెప్పారు హరీష్ శంకర్. ఇంతకు ముందు సాహితి గారు తన సినిమాలకి రాసిన పాటలని కూడా గుర్తు చేశారు. 'గబ్బర్ సింగ్' సినిమాలో రాసిన కెవ్వు కేక.. పాట, అలాగే 'దువ్వాడ జగన్నాథం' సినిమాకి రాసిన అస్మైక యోగ... పాట అప్పట్లో పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మిస్టర్ బచ్చన్' సినిమా నుండి షో రీల్ అని ఒక ప్రచార వీడియోని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఒక్క మాట కూడా వినపడకుండా, కేవలం నేపథ్య సంగీతంతో వుండే ఆ వీడియోకి మంచి ప్రశంశలు వచ్చిన సంగతి తెలిసిందే. పరిశ్రమలో చాలామంది దర్శకులు, మిగతా వాళ్ళు ఆ షో రీల్ గురించి చాలా బాగా మాట్లాడటమే కాకుండా, హరీష్ ని ప్రశంశించారు కూడా. రవితేజ పక్కన భాగ్యశ్రీ బోర్సే అనే అమ్మాయిని తెలుగు తెరకి పరిచయం చేస్తున్నారు హరీష్ శంకర్. అజయ్ దేవగన్ నటించిన 'రైడ్' అనే సినిమాని హరీష్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' గా తెరకెక్కిస్తున్నారు. హిందీలో సౌరభ్ శుక్ల చేసిన పాత్రని, తెలుగులో జగపతి బాబు చేస్తున్నారు, ప్రధాన విలన్ గా నటిస్తున్నారు.

# జర్నలిస్ట్ రజినీకాంత్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు



**- స్పెషల్ ఫ్లైట్ బుక్ చేయడంతో బయటపడ్డ వ్యవహారం**
**- రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఇంటర్వ్యూల పేరుతో దోపిడీ అని యజమాన్యం గుస్స**

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఇన్నాళ్లు అటు తెలంగాణలో కేటీఆర్ నుంచి ఇటు ఏపీలో జగన్ నుంచి అడ్డంగా దోచుకున్న రజినీకాంత్‌కు ఐటీ శాఖ నోటీసులు పంపింది.కోట్లు సంపాదించి దేశంలోనే అత్యంత ధనిక జర్నలిస్టుగా రికార్డుల్లోకి ఎక్కిన రజినీకాంత్ ఇన్ కమ్ ట్యాక్స్ ఎగ్గొట్టినందుకు నోటీసులు పంపారు. ఇటీవల ఢిల్లీలో ఉన్న కూతుర్ని కలిసేందుకు స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకుని వెళ్లిన నేపథ్యంలో దానికి సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ కు పంపారు గుర్తు తెలీని వ్యక్తులు.వైసీపీ ముఖ్యనేత బంధువుకు చెందిన ఎయిర్ లైన్స్ సంస్థ ద్వారా స్పెషల్ ఫ్లైట్ తన వ్యాపార భాగస్వామి నాయుడు అనే వ్యక్తి ద్వారా బుక్ చేసినట్టుగా అందుకు సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు దొరికాయి. ఒక సాధారణ ప్రైవేట్ ఉద్యోగి స్పెషల్ ఫ్లైట్ బుక్ చేయడం అనేది ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. మరోవైపు ఇటీవలే ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో 11కోట్లతో కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన ఫ్లాట్, మోకిలాలో 8కోట్లతో కొన్న విల్లా, మియాపూర్ లో కొన్న ట్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ వీటన్నింటిపైనా ఆరా తీస్తున్నారు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులు. వీటితో పాటు బెంగళూరులో రజినీకాంత్ కు సంబంధించిన ప్రీమియర్ రియల్ ఎస్టేట్ కంపెనీపైనా ఇటీవలే ఇన్ కమ్ ట్యాక్స్ దాడులు జరిగాయి. నెల్లూరు చెందిన కిషోర్ అనే వ్యక్తితో కలిసి గత ఎనిమిదేళ్లుగా ప్రీమియర్ ఇన్ ఫ్రా కంపెనీని నడుపుతున్న రజినీకాంత్. ఈ సంస్థ బెంగళూరు శివార్లలో అనేక వెంచర్లు వేసింది. అయితే కంపెనీలో ఎక్కడా తన పేరు రాకుండా బినామీలతో రజినీకాంత్ నడుపుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అటు అమరావతిలో చంద్రబాబు మళ్లీ సీఎం కావడంతో రజినీకాంత్ భూముల రేట్లు అమాంతం పెరిగాయి. గతంలో అమరావతిలోని కృష్ణాయపాలెంలో కొనుగోలు చేసిన 18ఎకరాల భూమికి సంబంధించి సీఆర్డీయే నుంచి తిరిగి రావాల్సిన ఫ్లాట్లకు ఇటీవలే దరఖాస్తు చేసుకున్నారు అక్కడ అసలు విషయం బయటపడింది. సీఆర్డీయే నుంచి సమాచారం ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు చేరినట్టుగా తెలుస్తోంది. హైదరాబాద్ రోడ్ నంబర్ 36లో నడుస్తున్న పబ్బులోనూ రజినీకాంత్ కు వాటా ఉన్నట్లు జగన్ ప్రభుత్వం దిగిపోయేముందు ఏపీ మంత్రితో కలిసి వైజాగ్ లో మరో పబ్బు స్టార్ట్ చేశారని అటు వైసీపీ ప్రభుత్వం నుంచి అందిన కోట్లాదిరూపాయలను క్యాష్ రూపంలోనే తీసుకుని ఆ డబ్బు మొత్తాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు వైసీపీ డిజిటల్ మీడియా ఇన్ చార్జ్ సజ్జలభార్గవ్ రెడ్డితో కలిసి భారీ కుంభకోణానికి పాల్పడినట్టు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఉన్న అన్ని డిజిటల్ ప్లాట్ ఫాంలను వైసీపీకి అనుకూలంగా పని చేసేలా కాంటాక్ట్ కుదుర్చింది రజినీకాంత్ అనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ డిజిటల్ ఛానెల్స్, పత్రికలన్నింటికీ పేమెంట్ ఇంకా పెండింగ్ ఉంది. పార్టీ ఓడిపోయింది కాబట్టి పెండింగ్ ఎమౌంట్ ఏదీ ఇప్పించలేనంటూ చేతులెత్తేశారు రజినీకాంత్. అటు సజ్జల భార్గవ్ రెడ్డి అటు ఐప్యాక్ సిబ్బందికి,సోషల్ మీడియా సిబ్బందికి ఇవ్వాల్సిన పేమెంట్ మొత్తం రజినీకాంత్ ఆపేసారన్న ఆరోపణలు ఉన్నాయి. సజ్జల భార్గవ్ రెడ్డి కలిసి తమకు ఇవ్వాల్సిన డబ్బులన్నీ కాజేశారని డిజిటల్ ఛానెల్స్ వాళ్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు అటు తెలంగాణ ఎన్నికల్లో ఇటు ఏపీ ఎన్నికల్లో పొలిటికల్ లీడర్ల ఇంటర్ వ్యూల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేశారు. ఒక్కో లీడర్ నుంచి పదిలక్షల నుంచి పాతికలక్షల వరకూ మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కోట్లాదిరూపాయలు వసూలు చేశారు. వాస్తవానికి ఛానెల్ మార్కెటింగ్ టీమ్ తరపున రావాల్సిన యాడ్ రెవెన్యూ అంతా ఇలా తానే లీడర్లతో డైరెక్టుగా మాట్లాడి మొత్తం నొక్కేశాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇందుకు తన బినామీ అయిన ధర్మారెడ్డి అనే వ్యక్తి చేతుల మీదుగా జరిగాయి. ధర్మారెడ్డి, రజినీకాంత్ ఇద్దరూ కలిసి కాజేసిన మొత్తం మీద అటు మైహోమ్ యాజమాన్యం కూడా విచారణ జరుపుతోంది. కంపెనీకి యాడ్ రెవెన్యూ ఎందుకు రాలేదని మార్కెటింగ్ హెడ్ విచారణ జరిపితే ఈ వ్యవహారం మొత్తం బయటపడడంతో ఈ విషయాన్ని మేనేజ్మెంట్ కు చెప్పండో రజినీ మెడకు చుట్టుకుందట. మొత్తం మీద ఒక్క పార్టీ అధికారంలో కోల్పోవడంతో రజినీకాంత్ కు కష్టాలు చుట్టముట్టాయి.

# టాక్స్ పేయర్స్‌కు మోడీ 3.0 శుభవార్త



**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ వచ్చే నెల (జూలై) లోక్ సభలో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఇది ఆమెకు ఏడో బడ్జెట్. మోడీ 2.O వరకు ఆమె ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లు. ఒక మధ్యంతర బడ్జెట్ (5o1=6) ప్రవేశపెట్టారు. బడ్జెట్ కు మరో నెల ఉన్నందున, నిర్మలా సీతారామన్ ఈ సారి పన్ను చెల్లింపుదారులకు కొంత ఉపశమనం కలిగిస్తారనే అంచనాలు, ఊహాగానాలు, ఆశలు ఢిల్లీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఆమె తక్కువ పన్ను శ్లాబులతో కొత్త పన్ను విధానాన్ని ప్రకటించిన బడ్జెట్ 2020లో గణనీయమైన పన్ను టాక్స్ పేయర్స్ ను ప్రోత్సహించింది.ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో కొన్ని వర్గాల పన్ను చెల్లింపుదారులకు ఆర్థిక మంత్రి నుంచి శుభవార్త అందే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ వర్గాల ఆధారంగా రాయిటర్స్ నివేదిక ప్రకారం వినియోగాన్ని పెంచడమే లక్ష్యంగా కొన్ని వర్గాల వ్యక్తులకు వ్యక్తి గత పన్ను రేట్లను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఏడాదికి రూ.15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు లభిస్తుందని నివేదిక తెలిపింది.2020లో ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానంలో మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. కొత్త విధానంలో రూ.15 లక్షల లోపు వార్షికాదాయంపై 5-20 శాతం, రూ.15 లక్షలకు పైగా ఆదాయంపై 30 శాతం పన్ను ఉండబోతోంది. ఉదాహరణకు ఒక వ్యక్తి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.15 లక్షలకు ఐదు రెట్లు పెరిగినప్పుడు వ్యక్తి గత పన్ను రేటు ఆరు రెట్లు పెరుగుతుందని మరో మూలాన్ని ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది.ఆదాయపు పన్ను తగ్గింపు వల్ల వినియోగదారుల చేతుల్లో అదనపు నగదు వినియోగం పెరుగుతుంది. కొన్ని కేటగిరీలకు పన్నులు తగ్గించడం వల్ల మధ్య తరగతికి పొదుపు కూడా పెరుగుతుందని నివేదిక పేర్కొంది.2023-24లో ఆర్థిక వ్యవస్థ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, వినియోగం ఆ వేగంతో సంగ వరకు పెరిగిందని నివేదిక తెలిపింది.ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మద్దతుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించేప్పుడు మధ్య తరగతి పొదుపును పెంచడం, వారి జీవితాలను మెరుగుపరచడంపై తమ ప్రభుత్వం దృష్టి పెడుతుందని చెప్పినందున పన్ను రేట్ల తగ్గింపుపై ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. 2024 బడ్జెట్ లో పన్ను విషయంలో పరిశ్రమ అంచనాలుపన్ను చెల్లింపుదారులకు, ముఖ్యంగా పేద వారికి ఆర్థిక మంత్రి సీతారామన్ కొన్ని పన్ను ఉపశమన చర్యలను ప్రకటిస్తారని ఇండియా ఇంక్ ఆశిస్తోంది. ద్రవ్యోల్బణం అధిక స్థాయిలో ఉన్నందున 2024-25 పూర్తి బడ్జెట్ లో తక్కువ శ్లాబులో ఉన్నవారికి ఆదాయపు పన్ను ఉపశమనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని కొత్తగా ఎన్నికైన సీఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.లోక్ సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లో, ఆర్థిక మంత్రి పన్ను రేట్లు లేదా శ్లాబుల్లో ఎటువంటి మార్పులను ప్రకటించలేదు. కానీ ఇప్పుడు పన్ను చెల్లింపుదారులు ముఖ్యంగా వేతన జీవులు, మధ్య తరగతి ఆమె కొంత ఉపశమనం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

## మహిళా కానిస్టేబుల్‌లపై ఎస్సై హత్యాచారం.?

**- కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగింపు: మల్టీజోన్ | ఐజిపి ఏవి రంగనాథ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళా పోలీస్ కానిస్టేబుల్ పై లైంగిక దాడులకు పాల్పడినందు గాను కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐ జి పి ఏ. వి.రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ పై స్టేషన్ ఎస్. ఐ భవాని సేన్ తుపాకీ చూపించి లైంగిక దాడికి పాల్పడినట్లు సదరు మహిళా హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో భూపాలపల్లి ఎస్పీ చేపట్టిన విచారణ లో ఎస్. ఐ మహిళా హెడ్ కానిస్టేబుల్ పై లైంగిక దాడికి పాల్పడినట్లుగా నిజ నిర్ధారణ కావడంతో పాటు ఎస్. ఐ భవాని సేన్ గత 2022 జులై మాసంలో లైంగిక వేధింపులకు పాల్పడంతో ఇతనిపై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. సదరు ఎస్. ఐ తన హెూదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల పై లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో పాటు ఎస్. ఐ తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉంది. ఎస్. ఐ పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తున్నట్లుగా మల్టీ జోన్ I ఐ జి పి ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు.

## రాహులే దేశ్ కీనేతా: పొంగులేటి




**ఖమ్మం (ప్రశ్న న్యూస్) :** రాహుల్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ ఉందని, త్వరలోనే అది తీరుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఏ ఒక్కరు తప్పుకున్న మోడీ ప్రభుత్వం కూలిపోక తప్పదన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. సంజీవరెడ్డి భవనంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ దేశం కోసం పనిచేసే నేత అని కొనియాడారు.

## యాదాద్రి ఎస్ పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్‌గా డిఆర్ఎల్ రాజు బాధ్యతలు

**- భక్తులకు ఎలాంటి సమస్య రాకుండా చూడడమే మా లక్ష్యం**





**(వరిగంటి శివకుమార్- ప్రశ్న న్యూస్ యాదాద్రి బ్యూరో)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భద్రత పోలీస్ ఎస్ పి ఎఫ్ సి అసిస్టెంట్ కమాండెంట్ డిఆర్ఎల్ రాజు బాధ్యతలు చేపట్టారు గతంలో బాబు రెడ్డి ఆస్థానంలో కొత్తగా డిఆర్ఎల్ రాజు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్ఏ రాజు మాట్లాడుతూ యాదాద్రి కి వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని భద్రతా పట్ల ఎలాంటి చర్యలైన తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భక్తుల రక్షణ కోసం అన్నివేళలా ఎస్పీఎఫ్ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిఐ శేషగిరి రావు, ఎస్సైలు అనిల్, ఎఎస్ఐ రాజు, లక్ష్మన్, జమీందార్లు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588